



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 18 అక్టోబర్ 2025 పేజీలు 12


# అక్రమ షెడ్ల దందా..!



- గిర్మాపూర్‌లో నిర్మాణాలు జోరుగా - అధికారులు నిశ్చలంగా!
- టీజీ బి-పాస్ చట్టం ఉల్లంఘనపై చర్యలేవీ?
- "అనుమతులు లేవు.. పరిశీలించి చర్యలు తీసుకుంటాం"
- వార్డ్ ఆఫీసర్ వికాస్

మేడ్చల్,మేజర్ న్యూస్ అక్టోబర్, 17) : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్ వార్డులో భారీ అక్రమ షెడ్ల నిర్మాణం జోరుగా సాగుతుండగా, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికుల ఆగ్రహానికి కారణమైంది. మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్నా టీజీ - బిపాస్ చట్టం ప్రకారం అనుమతి తప్పనిసరి. కానీ కొందరు నిబంధనలను తుంగలో తొక్కి, కొంతమంది పెద్దల అండదండలతో అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. టీజీ - బిపాస్ చట్టం ప్రకారం అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టడం నేరం. ఇటువంటి సందర్భాల్లో మున్సిపాలిటీకి జరిమానా విధించడం, నిర్మాణం కూల్చివేయడం, క్రిమినల్ కేసులు నమోదు చేయడం వంటి అధికారాలు ఉన్నా, గిర్మాపూర్‌లో మాత్రం అధికారులు మౌనం పాటించడం పట్ల ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు సాగుతుండడంతో మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతోందని, చిన్న ఇళ్లు కట్టే సామాన్యులకు కఠినంగా వ్యవహరిస్తూ, పెద్ద షెడ్ల నిర్మాణాల విషయంలో నివృత్తి ధోరణి కనబరుస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

> "మున్సిపాలిటీ నుండి ఇప్పటివరకు ఆ షెడ్లకు ఎలాంటి అనుమతులు జారీ కాలేదు. ప్రస్తుతం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో టిపిఓ లేకపోవడంతో, అనుమతుల కోసం అప్లికేషన్ పెట్టుకున్నారో లేదో పరిశీలిస్తాం. అనుమతులు లేనియెడల టీజీ బిపాస్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటాం"
> **– వార్డ్ ఆఫీసర్ వికాస్.**

## మద్యం కిక్కేది..!



వివరాలు 2లో

# నేడు తెలంగాణ బంద్



- పిలుపునిచ్చిన బీసీ సంఘాలు, బంద్‌కు అన్ని రాజకీయ పార్టీల సంపూర్ణ మద్దతు
- బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గేదే లేదంటున్న నేతలు
- 42 శాతం రిజర్వేషన్లు తేల్చేంతవరకు పోరాటాలు ఉధృతం
- తెలంగాణ సామాజిక, రాజకీయ చరిత్రలో నేటి బంద్ కీలక మలుపు
- జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయం : తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ర్.కృష్ణయ్య



### జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయం

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వం కల్పిస్తూ జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయం. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం. భారతదేశ చరిత్రలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత స్టే ఇవ్వడం జరగదు. మొదటి సారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇచ్చారు. నోటిఫికేషన్ జారీతో ఆశావహులు నామినేషన్లు దాఖలుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టే ఇస్తారు. రిజర్వేషన్ల కేసులో 30 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు. పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇది అన్యాయం. ఈ కేసు రాజ్యాంగ పరంగా బలం ఉంది. రాజ్యాంగంలోని 243-డి-6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం ఉంది. దీని ప్రకారం జీవో జారీ చేశారు.

*– ఆర్ కృష్ణయ్య, తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్*

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : తెలంగాణ రాష్ట్రంలో బీసీ హక్కుల సాధన కోసం వివిధ బీసీ సంఘాలు నడుం బిగించాయి. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించాలనే లక్ష్యంతో ఈ పోరాటాన్ని ఉధృతం చేశాయి. నేటి బంద్‌కు అధికార కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో ఈ ఉద్యమానికి మరింత బలం చేకూరనుంది. రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని బీసీ సంఘాల నేతలు స్పష్టం చేశాయి. ఇటు అధికార పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, బీజేపీతో పాటు సీపీఐ, సీపీఎం, ప్రజా సంఘాలు, దళితసంఘాలు, ఎమ్మార్పీస్ నుంచి కూడ మద్దతు లభించింది. దాదాపు రాజకీయ శక్తులు బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌కు ఏకతాటిపైకి వచ్చాయి. ఈ పరిణామం బీసీ సంఘాల పోరాట బలాన్ని, రిజర్వేషన్ల అంశం ప్రధాన్యతను స్పష్టం చేస్తోంది. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, వామపక్షాలు, ఉద్యమ సంఘాలు మద్దతు తెలపడంతో నేడు బంద్ సంపూర్ణం కానుంది. బంద్‌లో ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థలు, రవాణా, వాణిజ్య సంస్థలు ఈ బంద్‌లో పాల్గొంటున్నాయి. బీసీ రిజర్వేషన్ల సాధనకోసం నేడు నిర్వహించే ఈ బంద్ తెలంగాణ సామాజిక-రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలవనుంది. రాష్ట్రంలో గత కొంత కాలంగా బీసీ రిజర్వేషన్ల చుట్టూ తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతుంది. ఇందులో భాగంగానే స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం 9ని తీసుకువచ్చింది. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ జీవోపై న్యాయస్థానం స్టే విధించింది. దీంతో స్థానిక ఎన్నికలు బ్రేక్ పడింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ

మిగతా 2లో

## రూ.40వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు

**సీతాఫల్ పండ్ల వ్యాపారి దగ్గర పర్మిట్ల కోసం రూ.50 వేలు డిమాండ్**

పరిగి. మేజర్ న్యూస్(అక్టోబర్ 17) : ఫారెస్ట్ సెక్షన్ అధికారుల పరిధిలోని సీతాఫల్ పండ్ల వ్యాపారి నుండి రూ.40 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, డ్రైవర్ రెడ్ హ్యాండెండ్ గా పట్టుబడ్డారు. కేసుకు సంబంధించి రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ... కుల్కచర్ల సెక్షన్ పరిధిలోని అడవుల్లోని సీతాఫలాలను రూ.18 లక్షలకు టెండర్ ద్వారా ఓ వ్యాపారి దక్కించుకున్నారని తెలిపారు. అయితే సీతాఫలాల తరలింపు పర్మిట్ల కోసం వ్యాపారి పరిగి పారెస్ట్ రేంజ్ కార్యాయలంలో సెక్షన్ అదికారులుగా పని చేస్తున్న మొయినుద్దీన్, సాయి కుమార్‌లను ఆశ్రయించాడని దీంతో పర్మిట్ల అనుమతుల కోసం రూ.50వేలు డిమాండ్ చేశారని తెలిపారు. అడిగిన డబ్బులు ఇవ్వడం లేదని సెక్షన్ అధికారులు వ్యాపారికి పర్మిట్లు ఇవ్వడానికి ఆలస్యం చేయడంతో పండ్లు పడవడంతో వ్యాపారం నష్టం జరుగుతుండటంతో సెక్షన్ అధికారులతో డిమాండ్ చేసిన డబ్బులకు పది వేలు తగ్గించి రూ.40 వేలు ఇస్తానని వ్యాపారి ఒప్పుకుని ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిపారు. దీంతో శుక్రవారం సాయంత్రం బాధితుడు రూ.40వేలు ఇవ్వడానికి వెళ్లగా సెక్షన్ ఆఫీసర్ సాయి కుమార్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలో డ్రైవర్‌గా పని చేస్తున్న బాలకృష్ణకు డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. కార్యాలయంలో డ్రైవర్ తో పాటు మరో సెక్షన్ అధి కారి మొయినోద్దీన్ ను అదుపులోకి తీసుకున్నమని తెలిపారు. హైదరాబాద్ అటవిశాఖ స్పోర్ప్ స్టేడి యంలో సాయి కుమార్‌ను అదుపులోకి తీసుకున్నా మని ముగ్గురిని ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టినట్లు తెలిపారు.



ఏసీబీ అదుపులో సెక్షన్ అధికారి మొయినుద్దీన్, డ్రైవర్





వివరాలు వెల్లడిస్తున్న జిల్లా రేంజ్ ఏసీబీ డిఎస్పీ ఆనంద్ కుమార్.

## జిల్లా బీజేపీ కన్వీనర్‌గా ప్రహ్లాద రావు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి రాజీనామా ఆమోదం
- పంతం నెగ్గించుకున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- ఎట్టకేలకు ముగిసిన 'అధ్యక్ష' పదవి వివాదం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : బీజేపీ జిల్లా అధ్యక్షుడి మార్పు వివాదం ఎట్టకేలకు ముగిసింది. ఇటీవల బిజెపి జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన కొప్పుల రాజశేఖర్ రెడ్డి రాజీనామా పై రాష్ట్ర పార్టీ నేతలు ఆమోదం తెలిపారు. అనంతరం వికారాబాద్ జిల్లా బిజెపి కన్వీనర్ గా గతంలో జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన కరణం ప్రహ్లాద రావు ను నియమించారు. తిరిగి వికారాబాద్ జిల్లా బిజెపి నూతన అధ్యక్షున్ని నియమించే వరకు ప్రహ్లాద రావు వికారాబాద్ జిల్లా బిజెపి కన్వీనర్ గా కొనసాగనున్నారు. వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డిని అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని గత కొంతకాలంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు జిల్లాలో బీజేపీ పార్టీకి చెందిన సీనియర్ నేతలు బీజేపీ రాష్ట్ర అధ్యక్షునితో పాటు సీనియర్ నేతలను కలిసి వారిపై వత్తిడి తీసుకువచ్చారు. ఇందుకు భిన్నంగా బిజెపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి సైతం తన పదవిని నిలబెట్టుకునేందుకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు సీనియర్ నాయకులను తట్టుకుని

మిగతా 2లో

## లక్ష్య సాధనలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు : జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : లక్ష్య సాధనలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో డబుల్‌బెడ్‌రూమ్, వనమహోత్సవం, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఆయన అధికారులతో సమీక్షించారు. ఇందిర్మ ఇళ్ల నిర్మాణాల్లో నిర్దేశిత లక్ష్యాలు చేరుకోని మండలాల్లోని అధికారులపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇళ్లనిర్మాణ మంజూరీ పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో స్పష్టమైన పురోగతిని కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని అదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ వేగిరం చేయాలన్నారు. నిరుపేదలకు డీఆర్‌డీఏ ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించేందుకు అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. మహిళా సమైక్య గ్రూపుల ద్వారా మహిళా శక్తి రుణాలను అందించేందుకు ఇటుకలు, సెంట్రింగ్ బాక్సులు తయారీదారులకు అందించేలా ప్రతి సంఘంలో రెండుయూనిట్లను ఎంపిక చేయాలన్నారు. వనమహోత్సవం వంద శాతం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ పీడి శ్రీలత, పరిశ్రమలశాఖ అధికారి క్షలక్ష్మీ, సోషల్ వెల్ఫేర్ అధికారి రామారావు, విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ బంద్

**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అయితే ఇక్కడ కూడా ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. 50 శాతం రిజర్వేన్లతోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. ఏమైనా మెరిట్స్ ఉంటే హైకోర్టులో వాదనలు వినిపించుకోవచ్చని సూచించింది. ఫలితంగా రిజర్వేషన్ల పెంపు అంశం మరింత సంక్లిష్టంగా మారింది. తాజా పరిణామాలపై బీసీ సంఘాలు తీవ్ర స్థాయిలో ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడంతో పాటు సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వ పిటిషన్‌ను పక్కన పెట్టడంతో బీసీ సంఘాలు తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తోంది. ఇందులో భాగంగా నేడు 135 బసీ కుల సంఘాలు, 35 బీసీ సంఘాల మద్దతు తెలుపుతూ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయి. బీసీలంతా కలిసి బంద్‌ను విజయవంతం చేయాల కోరాయి. అలాగే ఈ బంద్‌కు అన్ని పార్టీల మద్దతును కోరడంతో అన్ని పార్టీలు మద్దతును ప్రకటించాయి. వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి సహకరించాలని బీసీ సంఘాలు జేఏసీ నేతలు కోరారు. సంపూర్ణంగా మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లా బీజేపీ కన్వీనర్‌గా ప్రహ్లాద రావు

**మొదటిపేజీ తరువాయి...** జాతీయస్థాయి,రాష్ట్రస్థాయి నాయకులను కలిసి తీవ్ర ప్రయత్నాలు చేశారు. కాని పార్టీ అధిష్టానం మాత్రం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచనలు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకొని జిల్లా అధ్యక్ష పదవికి రాజశేఖర్ రెడ్డిని రాజీనామా చేయమని ఆదేశించారు. దీంతో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బీజేపీ జిల్లా అధ్యక్ష పదవికి రాజశేఖర్ రెడ్డి గత రెండు రోజుల క్రితం రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని పార్టీ అధిష్టానానికి పంపించారు. రాజశేఖర్ రెడ్డి పంపిన రాజీనామా పత్రాన్ని పరిశీలించిన పార్టీ అధిష్టానం ఆయన రాజీనామాను ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా తాత్కాలికంగా బిజెపి పార్టీ జిల్లా కన్వీనర్ గా పార్టీ సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద రావు ను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# మద్యం కిక్కేది..!

- మద్యం దరఖాస్తులకు నేడే ఆఖరు
- ఇక మిగిలింది 8 గంటలే
- ఇప్పటిరకు 249 షాపులకు 6,476 దరఖాస్తులు
- మందకొడిగా సాగిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ
- గత పాలసిలో 21,615 దరఖాస్తులు, రూ.432.30 కోట్ల ఆదాయం
- 23న మల్లిక గార్డెన్‌లో లాటరీ, మద్యం దుకాణాల కేటాయింపు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : ఈ సారి మద్యం షాపుల ఏర్పాటుకు ఆశించిన మేర దరఖాస్తులు రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నింపుకునేందుకు నెల ముందే మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తులను స్వీకరిస్తుంది. గతంలో ఉన్న టెండర్ లైసెన్స్‌ల గడవుపు ముగియకముందే నోటిఫికేషన్‌ను జారీ చేసి దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఎక్కువ దరఖాస్తులు వస్తే భారీగా ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదు. గతంలో ఉన్న రూ. 2లక్షల టెండర్ ఫీజును రూ. 3 లక్షల ఫీజుకు (నాన్ రీఫండబుల్) పెంచింది. దీంతో వ్యాపారుల నుంచి స్పందన కరువైంది.

**నేటితో ముగియనున్న గడువు**

వైన్స్ షాపుల దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 18వ తేది సాయంత్రం 5 గంటల వరకు గడువు ముగియనునంది. దరఖాస్తు చేసుకునేందుకు ఇంకా 8 గంటలే మిగిలి ఉంది. ఈ రోజు దరఖాస్తు చేసుకునే వ్యాపారుల సంఖ్య కాస్త పెరిగే అకాశాలు కనిపిస్తున్నాయి. గత పాలసీలో చివరి రెండు రోజుల్లోనే అత్యధికంగా దరఖాస్తులు రావడంతో, ఈ సారి కూడా చివరి నిమిషంలో దరఖాస్తులు రావచ్చని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు. ఈనెల 23న మల్లికా గార్డన్‌లో లాటరీ తీయనున్నారు. అనంతరం మద్యం దుకాణాలను కేటాయిస్తారు.

**249 షాపులకు 6,476 దరఖాస్తులు**

రంగారెడ్డి జిల్లాలో సరూర్‌నగర్, శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్‌లు ఉండగా మొత్తం మొత్తం 249 మద్యం షాపులు ఉన్నాయి. శంషాబాద్ పరిధిలో 111 మద్యం షాపులు, సరూర్‌నగర్ పరిధిలో 138 మద్యం షాపులున్నాయి. గత నెల 26వ తేది నుంచి అక్టోబరు 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 249 మద్యం షాపులకు ఇప్పటి వరకు 6,476 దరఖాస్తులే వచ్చాయి. ఇందులో శంషా బాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ పరిధిలోని చేవెళ్ల, శేరిలింగంపల్లి, శంషాబాద్ పరిధిలో 3,454 దరఖాస్తులు వచ్చాయి. అలాగే సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ పరిధిలోని హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, సరూర్‌నగర్, ఆమనగల్లు, షాద్‌నగర్ పరిధిలో 3,022 దరఖాస్తులు వచ్చాయి.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. లలితాదేవి
- జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచన







రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. లలితాదేవి శుక్రవారం జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. జిల్లాలోని పాలిటీవ్‌కేర్‌తో పాటు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. చేవెళ్లలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలోని ఆపరేషన్ థియోటర్, తల్లులు, పిల్లల విభాగం, డయాలసిస్ కేంద్రం, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ విధానం, మందుల గదిని పరిశీలించారు. ఆల్ఫాబిటికల్ ప్రకారం వరుస క్రమంలో మందులను అమర్చుకోవాలని సూచించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆసుపత్రి పనితీరు గురించి డీఎంహెచ్‌వోకు వివరించారు. ఆసుపత్రిలో చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నట్లు తెలిపారు. ప్రధానంగా ఆసుపత్రికి సరఫరా అవుతున్న విద్యుత్ కెపాసిటీ సరిపోవడం లేదని, తరచూ ఓల్టేజీలో హెచ్చుతగ్గుల సమస్య ఉత్పన్నమవుతుందని, డయాలసిస్ కేంద్రంలో షాక్ సర్క్యూట్ వచ్చి విలువైన వైరింగ్, మిషన్లు కాలిపోయి తీవ్ర నష్టం వచ్చినట్లు వివరించారు. రోజు రోజకు ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య పెరిగిపోతుందని, నిత్యం 350 వరకు ఓపీ ఉంటుందని తెలిపారు. ఆసుపత్రిలో అవుతున్న డెలీవరీల వివరాలను అమె అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వారానికి ఎన్ని డెలీవరీలు అవుతున్నాయి.. అందులో నార్మల్, సిజీరియన్ ఎన్ని ఉన్నాయనే విషయాన్ని తెలుసుకున్నారు. సాధారణ డెలివరీల సంఖ్య ఎక్కువగా ఉండటంతో వైద్య సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న డయోగ్నస్టిక్ కేంద్రంతో పాటు వీసీటీసీ కేంద్రాన్ని పరిశీలించారు. హెచ్ఐవీ కేసుల వివరాలను తెలుసుకున్నారు. డయాగ్నస్టిక్ విభాగంలో టెక్నీషియన్ ఒక్కరే విధులు నిర్వహిస్తున్న తీరు, రోగుల సంఖ్య ఎక్కువగా ఉండటం.. టెక్నీషియన్ ఒక్కరే రక్త నమూనాలను తీసుకోవడం వంటి అంశాలను డీఎంహెచ్‌వో గమనించారు. ఇద్దరు టెక్నీషియన్లు లేరా? ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారనే విషయాన్ని సూపరిండెంట్‌ను ప్రశ్నించడంతో.. ఇద్దరు టెక్నీషియన్లు ఉన్నప్పటీకీ.. ఒకరు డిప్యూటేషన్‌పై మరోచోట విధులు నిర్వహిస్తున్నట్లు సూపరిండెంట్ డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకువచ్చారు. ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్న జనరేటర్, ఆక్సీజన్ ప్లాంట్‌ను ఆమె పరిశీలించారు. కొద్ది దూరం నడుచుకుంటూ వెళ్లి పాలిటీవ్ కేర్‌ను పరిశీలించారు. పాలిటీవ్ కేర్‌లో వైద్య సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. పాలిటీవ్ కేర్‌లో ఉన్న ఫిజియోథెరఫీ పరికాలను పరిశీలించి బాగున్నాయని కితాబిచ్చారు. పాలిటీవ్ కేర్‌కు కొత్త భవనం, మంచి పరికరాలు ఉన్నప్పటికీ... అందుకు అనుగుణంగా పేషెంట్ల సంఖ్య లేకపోవడాన్ని ఆమె గమనించారు. అనంతరం ఆమె శంకర్‌పల్లి, షాబాద్, మొయినాబాద్‌తో పాటు జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇన్‌పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను తెలుసుకున్నారు. ఆసుపత్రుల్లో రికార్డులు, వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వాసుపత్రులకు వస్తున్న రోగులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. సమయ పాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత, నీటి నిలువ, నీటి తొట్టిల్లోని లార్వా, పైపుల లీకేజీ, క్లోరినేషన్ తదితర వాటిపై నిశితంగా పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

# బీసీ బంద్ తెలంగాణ ఉద్యమాన్ని తలపించాలి

- పార్టీలకు అతీతంగా బీసిలంతా ఏకం కావాలి
- కుట్ర రాజకీయాలకు బలికావొద్దు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 17): బీసి రిజర్వేషన్ల సాదన కోసం శనివారం నిర్వహించే బంద్ తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విదంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ బీసి బంద్‌కు పూర్తి మద్దతు ప్రకటించిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏమ్మెల్యే మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసి ప్రజల్లో చైతన్యం రావడానికి కులగణన చేపట్టాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తించారన్నారు. ఇందులో భాగంగానే కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు అన్యాయం జరుగుందని అందుకు వారికి 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా పోరాటాలు చేసి 69 శాతం రిజర్వేషన్లు సాదించుకున్నారని గుర్తుచేశారు. రాజ్యాంగంలో పలుమార్లు సవరణలు చేశారని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసి రిజర్వేషన్‌లకై అసెంబ్లీలో తీర్మాణం చేసి గవర్నర్ దగ్గరకు అమోదం కోసం పంపిందన్నారు. బీసి సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. కొంతమేర కుట్ర రాజకీయాలు జరుగుతున్నాయని బీసిలకు వ్యతిరేఖంగా ఒకపార్టీ పావులు కదుపుతుంటే లోపాయికారి ఒప్పందంతో మరోపార్టీ ముందుకు పోతుందన్నారు. తెలంగాణలోని బీసి ప్రజలు అన్ని గమనిస్తున్నారని, శనివారం జరిగే బంద్‌కు అన్ని వర్గాల వారు స్వచ్ఛందంగా మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.

**కేజిబివిలకు ప్రత్యేక నిధులు**

షాద్‌నగర్ నియోజకవర్గంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం రూ. 3. 85 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఇందులో ఫరూఖ్‌నగర్ మండలం కెజిబివికి రూ. 1. 08 కోట్లు, కేశంపేట మండల కేజిబివికి రూ. 38. 15 లక్షలు, కొత్తూరు మండల కేజిబివికి రూ38. 15, కొందుర్గు కేజిబివికి రూ 1. 58 కోట్లు , చౌదరిగూడ మండల కేజిబివికి రూ 42. 12లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో కేజిబివి పాఠశాలల్లో విద్యార్థులకు కావ లసిన సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవచ్చని, భవిష్యత్తులో మరిన్ని నిధులను తీసుకువస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ పటిష్టతకు కట్టుబడి ఉందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూనే గురుకులాల్లో వారికి అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటూ ముందుకు పోతుందన్నారు. ఈ సమావేశంలో బీసి సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, మహిళా విభాగం అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, ఓబీసి విబాగం నియోజకవర్గ చైర్మెన్ చంద్రశేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు జంగా నర్సింలు, చలివేంద్ర పల్లి రాజు, గూడ వీరేశ్ అప్ప, కొత్తూరు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, నాయకులు అగ్గనూరి భస్వం, ఇబ్రాహిం, మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్, నల్లమోని శ్రీధర్, మాధవులు యాదవ్, జెపి జయప్రకాశ్, రావుల పెంటయ్య. తుమ్మల గోపాల్, కోడూరి రాములు, బసప్ప, మల్లేష మహిళా నాయకురాలు నాగమణి, జాంగారి రవి, శ్రీను నాయక్, బీసి సేన మహిళా నాయకురాలు తల్లోజు సౌజన్య, మమత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన



**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)**:
దోమ మండల కేద్రంనందు శుక్రవారం దోమ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్రు రుప లక్ష్మీ ఆధ్వర్యంలో అగ్నిమాపక శాఖ వారిచే అగ్నిప్రమాదాలు జరిగే కారణాలు వాటి నుండి బయటపడే నివారణ చర్యలను గురించి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సేవ్య నాయక్ మరియు వారి సిబ్బంది విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాలకు వర్గీకరణ నాలుగు రకాలుగా ఉంటాయని వాటి నివారించడానికి వాడే వేరువేరు పద్ధతులను ప్రదర్శించి విద్యార్థులచేత నివారణ సంబంధించిన చర్యలను ప్రదర్శించారు. ప్రిన్సిపల్ గ్రూప్ లక్ష్మి మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సులను విద్యార్థుల సద్వినియోగం చేసుకొని మీ పరిసరాలలో జరిగే అగ్నిప్రమాదాల అప్పట్లో తల్లిదండ్రులకు మిత్రులకు తెలియజేసి ప్రమాదాల నివారణకు తమ వంతు పాత్రను పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ పరిగె సిబ్బంది చంద్రమోహన్, పాండురంగం, వెంకటేశం, మొగులయ్య, వెంకటయ్య నాసాల సిబ్బంది రాధా, శ్రీవిద్య, రాములు, లక్ష్మయ్య,, మధుసూదన్, శ్రీధర్ కుమార్, సువర్ణ, సానియా సుల్తానా, శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, బంధ్య నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# డివి కిషన్ రావు ఆకస్మిక మరణం
# బీజేపీకి తీరని లోటు : జెల్లీ శైలజ హరినాథ్

**"పార్టీ పట్ల అపారమైన నిబద్ధత కలిగిన త్యాగశీలి నాయకుడు"**

**మేడ్చల్,మేజర్ న్యూస్ అక్టోబర్, 17)**:
మేడ్చల్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు డివి కిషన్ రావు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని, ఆయన మరణ వార్త మేడ్చల్ బీజేపీ వర్గాలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలను తీవ్ర విషాదంలో ముంచిందని బీజేపీ మండల అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ తెలిపారు. కిషన్ రావు పార్టీ పట్ల అపారమైన నిబద్ధత, క్రమశిక్షణ, త్యాగభావం కలిగిన నాయకుడని ఆమె అభివర్ణించారు. సాధారణ కార్యకర్తగా పార్టీలో ప్రవేశించి అచంచల కృషి, అంకితభావంతో ఉన్నత స్థాయికి ఎదిగి, పార్టీ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అర్పించారని అన్నారు.

మేడ్చల్ పట్టణంలోని బస్ డిపో స్థలం, పోలీస్ స్టేషన్, ఐటీఐ భవనం నిర్మాణం కోసం ఆయన కుటుంబం స్వచ్ఛందంగా భూములు అందించడం ఆయన ప్రజాసేవ తపనకు నిదర్శనమని శైలజ హరినాథ్ పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు పార్థివ దేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. డివి కిషన్ రావు మరణంతో పార్టీ శ్రేణుల్లో తీరని లోటు ఏర్పడిందని నాయకులు తెలిపారు.



## విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దు

**కొడంగల్, అక్టోబరు 17 (మేజర్ న్యూస్)**:
కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి శివారులో ప్రభుత్వం మంజూర్ చేసిన మెడికల్, వెటర్నరీ కళాశాలలు, పాత కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహేశ్ అన్నారు. విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఇప్పటికే అభివృద్ధిలో వెనకబాటుకు గురైన కొడంగల్ ప్రాంతం సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలకు నిరాశ ఎదురవుతుందన్నారు.

# సీఎంఆర్ డెలివరీలను వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- శ్రీ వెంకటరమణ రైస్ మిల్లును తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)**:
సిఎంఆర్ డెలివరీలను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం ధన్నారంలోని శ్రీ వెంకటరమణ రైస్ మిల్లును సందర్శించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రబీ 2024-25 కి సంబంధించిన సిఎంఆర్ డెలివరీల విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా డెలివరీల ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లు యజమానికి సూచించారు.

ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా అధికారి మోహన్ కృష్ణ ఉన్నారు.





## కేజీబీవీలో కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగాల భర్తీ

**ఎంఈఓ రామచందర్, ప్రిన్సిపాల్ కే.జ్యోతి**

**చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)**:



చౌడాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్వీపర్,అటెండర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగాల భర్తీ చేపట్టడానికి అవకాశం ఉంది అని ఎంఈఓ రాంచందర్,ప్రిన్సిపల్ కే.జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని 18 నుంచి 45 సంవత్సరాల వయసు కలిగిన గ్రామాల మహిళలు అర్హులని తెలిపారు. మహిళ స్వీపర్ ఉద్యోగానికి కనీసం 7 తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి,అలాగే అటెండర్ ఉద్యోగానికి 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తు చేసుకున్న తర్వాత ఈనెల 20వ తేదీలోపు చౌడాపూర్ కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలని ప్రిన్సిపల్ కోరారు.ఏదైనా సమాచారం తెలుసుకోవడానికి కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని అన్నారు.

## డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన ఆర్డీవో వాసు చంద్రకు శుభాకాంక్షలు

**తెలిపిన ట్రేసా జిల్లా అధ్యక్షుడు విజయేందర్**

- ఆర్డీవోలకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు
- ట్రెసా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు G.విజయేందర్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)**:
వికారాబాద్ డివిజన్ ఆర్డీవో వాసుచంద్రకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి వచ్చినందున తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) వికారాబాద్ జిల్లా పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన ఆర్డీవో వాసు చంద్రకు ట్రేసా జిల్లా అధ్యక్షుడు విజయేందర్ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు లక్ష్మీ నారాయణ, మునిరుద్దీన్, విజయ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్లు శ్రీలత, అనిత, శ్రీనివాస్ గౌడ్, నవీన్, వీరేష్ బాబు, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ బంద్‌ను జయప్రదం చేయాలి

**బీసీ సేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు**

**కొడంగల్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 17)**:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఇచ్చిన పిలుపు మేరకు శనివారం చేపట్టనున్న తెలంగాణ రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని బీసీ సేన వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెం.9ని హైకోర్టు కొట్టి వేసిందని, రాష్ట్రంలోని బీసీ జేఏసీ రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా దాన్ని సాకారం చేయాలని శనివారం కొడంగల్‌లో జరిగే బంద్‌లో బీసీ నాయకులు, సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తేయడం హర్షనీయం

**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 17 )**: తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తేయడం హర్షనీయమని కురుమ సంఘం జిల్లా కార్యదర్శి కుర్వ నాగప్ప అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనర్హులు అనే నిబంధనను ఎత్తేయడంతో కొడంగల్ నియోజకవర్గం కురుమ సంఘం తరపున సీఎం రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# బుగ్గజాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

▶▶ జాతరలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలి ▶▶ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ▶▶ జాతర ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష





మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : మండలంలోని ఆరుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని బుగ్గతండాలో జరిగే శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాట్లపై మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు మండలంలోని ఎల్లమ్మతండా, బోడకొండ, ఆంబోత్ తండా గ్రామాలలో పర్యటించి రూ. 1.75 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ... దక్షిణ కాశీగా పిలవబడే బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నవంబర్ 5 తేది నుండి ప్రారంభం కానున్న బుగ్గజాతర కార్తీక పౌర్ణమి నుంచి అమావాస్య వరకు 15 రోజులు పాటు జరగనున్న జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. 15 రోజుల పాటు జరిగే బుగ్గజాతరకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతర ముగిసే వరకు 24 గంటలు వైద్య సేవలు, 108 సేవలను అందుబాటులో ఉంచాలని సూచించారు. జాతరలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. 15 రోజులు జాతర విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇబ్రాహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, ఆర్డీవో అనంతరెడ్డి, ఏసీపీ కేపీవీ రాజు, ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, పిఏసీఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, సీఐ మధు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జయమ్మ మల్లేష్, పిఏసీఎస్ డైరెక్టర్ జనిగే వెంకటేష్, నాయకులు రమాకాంత్ రెడ్డి, భీమల జంగయ్య, ఎద్ద నరేందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్ ముదిరాజు, గుడిమల్ల చంద్రయ్య, గోరే వీరేష్, అనంగల్ల యాదయ్య, మిద్దె శ్రీనివాస్ గౌడ్, మాదగోని జంగయ్య గౌడ్, ఏర్పుల రాజు, పల్లాటి జయానందం, మానయ్య గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరే సికిందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాఘవ కురుమ,వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపుకై పూజలు...



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17): తెలంగాణ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపల్ నాయకులు దూలిపాలి సీతారాం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ యువ నాయకులు, ఇంచార్జి కార్తీక్ రెడ్డితో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి సునీతా గోపినాథ్ గెలుపు కోరుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట డివిజన్ కూడలిలోని కనకదుర్గా ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం మొదలు పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు



–చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17):బీసీ రిజర్వేషన్ల అంశంపై చేపట్టిన బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలపాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ ఆదేశాల మేరకు చేవెళ్ల నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ నాయకులందరూ బంద్‌లో పాల్గొన్నాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో 9ని తీసుకొచ్చిన విషయం తెలిసిందేనని, బీసీలకు న్యాయం జరిగే వరకు సకలజనులంతా మద్దతు ఇవ్వాలని కోరారు. నేడు జరిగే బంద్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధి, ఆదర్శానికి గ్రామాలే నిదర్శనం కావాలి : ప్రిన్సిపాల్ డాక్టర్ నీతాపోలె




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 17): అభివృద్ధి, ఆదర్శానికి గ్రామాలే నిదర్శనంగా మారాలని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కమ్మదనం గ్రామంలో గిరిజన గురుకుల విద్యార్థినుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వింటర్ స్పెషల్ క్యాంపు నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ స్కిట్‌తో క్యాంపుకు హాజరైన వారిని ఆకట్టుకున్నారు. అనంతరం డాక్టర్ నీతాపోలె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, వాలంటీర్లుగా వ్యవహరించిన అధ్యాపకులు పరమేశ్వరి, ముంతాజ్‌లను అభినందించారు. భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తితో కమ్మదనం గ్రామ వాసులందరు కూడా ఆ గ్రామాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకుని అభివృద్ధి పదంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కళాజ్యోతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అఫ్రోజహన్, అధ్యాపకులు రాజేశ్వరి, గ్రామ మాజీ ఎంపిటిసి బొమ్మ అరుణ అంజయ్య గౌడ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ అమర్‌నాథ్ రెడ్డి, కమ్మదనం పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుంధతి, పంచాయితీ కార్యదర్శి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని గ్రామీణ రోడ్లకు మహర్దశ

▶▶ హ్యామ్ కింద 18.65 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం

▶▶ త్వరగా పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆదేశం



కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 17):మండలంలోని గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి మహర్దశ కానుంది. హైబ్రిడ్ అన్యూటీ మోడ్ (హ్యామ్) పద్దతిలో మండలంలోని మీర్‌ఖాన్‌పేట్ పంచాయతీ రాజ్ రోడ్డు నుండి సార్లరావులపల్లి 1.88 కిలోమీటర్లు, ముచ్చర్ల నుండి సార్లరావులపల్లి వయా గొట్టెలగడ్డతండ వరకు 4.20 కిలోమీటర్లు, ముచ్చర్ల రోడ్డు నుండి సాయిరెడ్డిగూడకు 3.68 కిలోమీటర్లు, కొత్తగూడ రోడ్డు నుండి వయా పెరుగూడ బాచుపల్లి వరకు 3.28 కిలోమీటర్లు,రాచులూరు వయా కటికపల్లి, బండమీది గూడూరు నుండి గూడూరు వరకు 5.61 కిలోమీటర్లు, మొత్తం 18.65 కిలోమీటర్ల మేర రోడ్లు వేయనున్నారు. ఇటీవల భారీ వర్షాలతో రోడ్లు దెబ్బతిని ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొనడంతో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పర్యటించి పరిశీలించారు. శుక్రవారం ఈమేరకు సబితారెడ్డి హ్యామ్ ద్వారా మంజూరి అయిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో



జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని అక్కడి ప్రజలను జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు కోరారు. మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్, జల్ పల్లి మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీతకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అందించి, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచారని అన్నారు.కేసిఆర్ పాలనలో పేద, మధ్యతరగతి కుటుంబాలు సుఖంగా, సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రాష్ట్ర ప్రజలను 6 గ్యారంటీల పేరుతో మభ్య పెడుతూ, రాష్ట్ర అభివృద్ధిని వెనకకు నెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పాలనతో అనేకమంది పేద, మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడ్డారని, దీంతో ప్రజలు అప్పటి బిఆర్ఎస్ పాలనను ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, మళ్లీ కేసిఆర్ ప్రభుత్వం వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలీం, అజీమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడి చేసిన వ్యక్తిపై న వెంటనే చర్యలు తీసుకోవాలని గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు గండిపేట్ మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై దాడి చేసిన వ్యక్తి నీ వెంటనే అరెస్టు చేయాలని ప్రతి మండలంలో తాసిల్దారులకు వినతి పత్రాన్ని అందజేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్ల గారి గణేష్ మాదిగ, పెద్దపులి శంకర్, దేవేందర్, రంజిత్, వెంకటేష్, మిట్టు, నరేష్ ,టి. ప్రకాష్, రవి, దాను, హరి తదితరులు పాల్గొన్నారు.

# కిస్మత్పూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఉద్యోగ అవకాశాలు

గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పనిచేయుటకు మహిళ వాచ్మెన్ అటెండర్ వంట మనుషుల ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ఆసక్తి గలవారు కిస్మత్పూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ప్రత్యేక అధికారి కలిసి దరఖాస్తులను అంద చేయవలసిందిగా తెలిపారు.

# మహిళలు, బాలికలకు భద్రత అత్యంత ప్రాధాన్యత

● నేర నియంత్రణలో సీసీటీవీల కీలకం

● జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):** మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన జిల్లాలోని పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంపై దృష్టి సారించారు. పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, విచారణను వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, జారీ అయిన నాన్-బెయిలబుల్ వారెంట్ల (NBWT) అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచి వారిని నియంత్రించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలకు గల కారణాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు ఎక్కువగా నమోదవుతున్న హాట్‌స్పాట్‌లలో నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజలలో అవగాహన కల్పించడానికి కళాజాత బృందాల ద్వారా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు మరియు బాలికలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అటువంటి అఘాయిత్యాలకు పాల్పడే వారిపై ఎటువంటి జాప్యం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారి నేర చరిత్రను పూర్తిగా పరిశీలించి రౌడీ షీట్‌లు తెరవాలని, మరియు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడానికి రికార్డులను సిద్ధం చేయాలని ఆదేశించారు. సమాజంలో మహిళలు, బాలికలకు పూర్తి భద్రత కల్పించడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలన కొరకు కష్టపడి పని చేయాలని తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల పాత్ర చాలా కీలకమని ఆయన తెలిపారు. ప్రజలలో సీసీటీవీల ఏర్పాటుపై అవగాహన కల్పించాలని, వాటి ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా, గుట్కా విక్రయాలు, మరియు పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు, రవాణాను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారాంతపు రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఓపెన్ డ్రింకింగ్ నివారణ, మరియు వాహనాల తనిఖీలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఇ-పెట్టీ కేసులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్‌ను సమర్థవంతంగా వినియోగించుకొని కేసుల కన్విక్షన్ శాతాన్ని పెంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఇటీవల కేసులలో కేసులలో కన్వెన్షన్ రావడానికి సహకరించిన కోడంగల్ కోర్ట్ APPO అధికారి వి.అభినై, వికారాబాద్ AJFCM కోర్ట్ అధికారిని APP సమీనా బేగం, పోలీస్ అధికారులు ఉమెన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సరోజా, కోడంగల్, పిఎస్,









ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ, నవాబ్ పేట్ పిఎస్ ఎస్‌హెచ్‌ఓ పున్లిక్ ,కోర్ట్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ మరియు కోర్ట్ కానిస్టేబుల్ అధికారులకు శాలువాతో సత్కరించి, మేమంటోలు అందించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్,వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి, పరిగి డిఎస్‌పి శ్రీనివాస్, డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, డి సి ఆర్ బి డి ఎస్ పి జానయ్య, వికారాబాద్ టౌన్ సిఐ భీమ్ కుమార్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి, మోమిన్పేట్ సీఐ వెంకట్ , తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్,రూరల్ సీఐ నాగేష్, ఉమెన్ పి ఎస్ సి ఐ సరోజ, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

● దోమ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన, వినతి పత్రం అందజేత

**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)**ః అక్టోబర్ 7 2025 రోజున భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ బెంచ్ మీద లాయర్ వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరిన దాడికి పాల్పడ్డాడు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది ఈ దాడి ఆ ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం, మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దృక్భంతికి గురిచేసింది దళిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి.. అందుకే అహంకారపూరితంగా ఈ దాడికి తెగబడ్డారు కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాసామానికి దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలి. అలాగే ఇలాంటి ఘటనలో ఉన్నత న్యాయస్థానాల్లో పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి అనిఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోరుతున్నాము మన డిమాండ్ తో ఈరోజు స్థానిక కేంద్రంలోని ఏం ఆర్ పి యస్ సంఘాల



ఆధ్వర్యంలో తహసిల్దార్ దోమ మండలం కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోయం ఆర్ పి యస్ దోమ మండల అధ్యక్షులు. బందయ్య. దోమ మండల ఉపాధ్యక్షులు. బొంపల్లి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి. మొగులయ్య గౌడ్. బిజెపి మండల అధ్యక్షుడు బొంగు మల్లేశం ఎం ఆర్ పి యస్ మండల నాయకులు లక్ష్మణ్,నరసింహులు, దోర్నాలపల్లి శ్రీనివాస్,టి. శ్రీనివాస్,కే నర్సింలు, దోమ గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి దోహం తీర్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




**బషీరాబాద్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):**
బషీరాబాద్ మండలం పరిధిలోని క్యాద్గిరా గ్రామపంచాయతీ గంగ్వార్ గ్రామం లో గత కొద్ది రోజులుగా తాగునీటి సమస్య నెలకొంది. సమస్య తెలుసు కున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గ్రామ కార్యదర్శి శృతి అడిగి తెలుసుకుని వెనువెంటనే మిషన్ భగీరథ డి ఈ, ఏ ఈ పంపించి కార్యదర్శి తో మాట్లాడి గ్రామంలో ఉన్న నీటి సమస్యని చెక్ పెట్టారు. కొత్త మోటర్ బోరుతో సమస్య తీరినట్టని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బీవీఆర్ ఫిజియోథెరపీ రిహాబ్ కేర్ సెంటర్ ప్రారంభం...

ముఖ్య అతిదిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి



**మేడిపల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్17):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3 వ డివిజన్ పరిదిలోని సాయి ప్రియా కాలనీ రోడ్ నంబర్ 1లో బీవీఆర్ ఫిజియోథెరపీ రిహాబ్ కేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిదిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి హాజరై నిర్వాహకులు డాక్టర్ బి.వెంకటేశ్వర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిజియోథెరపీ వలన అనారోగ్యం, ప్రమాదాల కారణంగా కదల్లేని పరిస్థితికి చేరుకున్న వారిలో కూడ తిరిగి కదలికలు తీసుకువచ్చేలా చేసే ప్రక్రియను అందుబాటులో నెలకొల్పడం చుట్టు ప్రక్కల కాలనీల ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. కేవలం దనార్జనే కాకుండా నాణ్యమైన వైద్యం అందిస్తూ రోగులలో మానసికతను తొలగించాలని కోరారు. గాయాలతో ఏర్పడ్డ వారికి మందులు మాత్రమే పూర్తిగా నయం చేయలేవని అవి పూర్తిగా నయం కావడానికి ఫిజియోథెరపీ తప్పకుండా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు,డాక్టర్లు,
కాలనీల ప్రజలు,బందువులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తాం...

● మద్దతుగాపార్టీ ఉండాలి

● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



**తాండూరు,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):** నేడు శుక్రవారం నాడు జరుగనున్న బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు శుక్రవారం నాడు సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా ముందుకు వచ్చి బంద్ లో పాల్గొని సక్సెస్ చెయ్యాలి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇచ్చిన సూచనల మేరకు అందరు స్వచ్ఛందంగా పాల్గొని, విజయవంతం చేయాలి అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా తాండూరు బంద్‌కు అన్నీ రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి.

# అక్రమ అరెస్ట్‌లను ఖండిస్తున్నాం

కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17): పోలీసుల అక్రమ అరెస్ట్‌లను ఖడిస్తున్నామని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని శుక్రవారం సీపీఎం నాయకులు చలోరాజ్ భవన్ పిలుపునివ్వడంతో పోలీసులు ముందస్తు చర్యగా సీపీఎం నాయ కులు బుడ్డీరపు శ్రీనివాస్, అంకగల్ల కుమార్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను రాజ్‌భవన్‌కు వెళ్లకుండా అరెస్ట్ చేసి పోలీస్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... జనాభ ప్రకారం బీసీలకు చట్టబద్దంగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి బంద్‌కు ప్రజాసంఘాలు, బీసీ నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17)ః స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆలూర్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మినర్సింలు, పలువురు నాయకులు మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆమె పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రోజురోజుకు కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పోతుందన్నారు. ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగట్టాలన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ది చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పి.కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలదర్శన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోనె కరుణాకర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేష్, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, నాయకులు హైమాద్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**– తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు**



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17): సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కేశంపేట తాసీల్దార్ రాజేందర్‌రెడ్డికి శుక్రవారం ఎంఆర్‌పిఎస్ నాయకులు వినతిప్రతం అందజేశారు. అత్యున్నత పదవిలో ఉన్న చీఫ్ జస్టిస్ గవాయిపై బూటు విసిరిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండలాధ్యక్షుడు చిర్ర శ్రీను, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, నాయకులు చిర్ర రమేష్, సిలివేరు మల్లయ్య, కిష్టయ్య, రాంచంద్రయ్య, సాయిలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి, నైపుణ్యాల అభివృద్ధిపై శిక్షణ




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 17): షాద్‌నగర్ సమీపంలోని గిరిజన గురుకుల బాలికల డిగ్రీ, పీజి కళాశాలలో శుక్రవారం స్వయం ఉపాధి, నైపుణ్యాల అభివృద్ధి అనే అంశంపై విద్యార్థినులకు అవగాహనతో పాటు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ రవి కుమార్ హాజరై విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా వ్యాపారానికి అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలు, మార్కెట్‌పై అవగాహన, ఆర్థిక నిర్వహణ, ప్రారంభ దశలో ఎదురయ్యే సమస్యల గురించి వివరించారు. అంతేకాకుండా దేశంలో ఉన్న స్వయం ఉపాధి సంస్థలు, వాటిద్వారా యువతకు కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతాపోలె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినులకు కళాశాల స్థాయిలోనే ఉద్యోగావకాశాల కల్పనతో పాటుగా స్వయం ఉపాధి కల్పించుకునే దిశగా ప్రేరేపితం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో మానసిక దృఢత్వాన్ని పెంచిందన్నారు. ఈ ఒక్కరోజు శిక్షణ శిభిరం కళాశాల కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ విద్యశ్రీ, మంజులత ఆద్వర్యంలో చక్కగా నిర్వహించారని ప్రిన్సిపల్ అభినందించారు.

## దేశానికి పట్టెడన్నం పెట్టేది రైతులే..

**– బీకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు నానా అక్రేజీ**



కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 17): దేశానికి పట్టెడన్నం పెట్టేది రైతులేనని భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు నానా అక్రేజీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల పరిధిలోని రేగడిచిల్కమర్రిలో పర్యటించి, గ్రామ రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 777 జిల్లాలు ఉండగా, వాటిలో 555 జిల్లాల్లో భారతీయ కిసాన్ సంఘ్ రైతులకు సేవలందిస్తుందని, రైతు చట్టాలను అమలు చేయాల్సిన భాద్యత కేంద్ర ప్రభుత్వానిది 20 శాతం అయితే, 80 శాతం భాద్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలదేనని అన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ రాజకీయాలకు అతీతంగా రైతుల పక్షాన పనిచేస్తుందని, గ్రామాల్లోని రైతులు సంఘటితమై గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో భారతీయ కిసాన్ సంఘ్ కమిటీలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, జిల్లా కమిటీలు ఆయా రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వివరించారు. ఏ పార్టీలో ఉన్నా, రైతులందరూ ఒకటే అనే నినాదంతో భారతీయ కిసాన్ సంఘ్ పనిచేస్తుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరల కోసం ప్రయత్నించడం జరుగుతుందని అన్నారు. అనంతరం భారతీయ కిసాన్ సంఘ్ రేగడిచిల్కమర్రి నూతన గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన గ్రామ కమిటి అధ్యక్షులుగా భౌరిశెట్టి వీరేశం, ప్రధాన కార్యదర్శిగా కిరణ్‌కుమార్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బి మల్లారెడ్డి, డి శ్రీనివాస్‌రెడ్డి, జె నరేదర్ జీ, ఎం సురేష్ బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బికేఎస్ కొందుర్గు మండలాధ్యక్షులు నాగదారి చంద్రమౌళి, షాబాద్ మండలాధ్యక్షులు డి యాదవరెడ్డి, మాణిక్‌రెడ్డి, ముట్పూర్, రేగడిచిల్కమర్రి రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపిని కలిసిన గుజ్జుల మహేష్



తలకొండపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : తెలంగాణ రాష్ట్ర డీజీపిగా నూతనంగా నియమితులైన శివధర్ రెడ్డినీ తల కొండపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యాక్షులు గుజ్జుల మహేష్ శుక్రవారం హైద రాబాద్‌లోని డీజీపి కార్యల యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేవారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మహేష్ అభిమాన సంఘం నాయకులు, కార్యకర్తలు తదతరులు పాల్గోన్నారు.

## డిసిసి అధ్యక్ష పదవికి ఆయిళ్ల దరఖాస్తు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) డిసిసి అధ్యక్ష పదవికి కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన టిపిసిసి సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో ఏఐసీసీ పరిశీలకుడు, ఎంపీ రాబర్ట్ బ్రూస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టు యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డికి శ్రీనివాస్ గౌడ్ దరఖాస్తును అందజేశారు. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నామని, ఎంపీటీసీ, పిఎసిఎస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, టిపిసిసి సభ్యులుగా సేవలందిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. నిబద్ధతతో పార్టీకి విద్యార్థి దశ నుంచి పనిచేస్తున్న తనకు డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. పార్టీ నిర్ణయం మేరకు తాను నడుచుకుంటానని పరిశీలపుడితో తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి,మార్కెట్ చైర్పర్సన్ యాట గీతా నరసింహ, మాజీ మార్కెట్ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి ,మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, నాయకులు చేగురి వెంకటేష్, జగన్, మానయ్య , బీచా నాయక్, ప్రభాకర్ రెడ్డి రాములు కేశవులు, కిషన్ తులసిరామ్ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే, నాయకులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 17) : కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ డి 82 కాల్వ తవ్వకంలో భాగంగా భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ లతో కలిసి రైతులకు చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం పట్టణంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మండలంలోని పోలేపల్లి, సింగంపల్లి గ్రామాలకు చెందిన రైతులకు 87 చెక్కుల రూపేనా మొత్తం రూ. 55 లక్షల 40,000/- వేలు, మాడుగుల మండలంలోని వివిధ గ్రామాలలో మొత్తం 77 మంది రైతులకు గాను 2.17 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు భూనిర్వాసితులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడాస్పూర్తి పెంపొందించుకోవాలి

**–ఎస్‌పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17)ః విద్యార్థులలో క్రీడాస్పూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎస్‌పీఆర్ చేయూత ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దుంపల సూర్యప్రసాద్(రాజు) అన్నారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శుక్రవారం టెన్నిస్ బ్యాట్లు, బ్యాడ్మింటన్ నెట్లు, వాలీబాల్స్, నెట్లు తదితర క్రీడ సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహద పడుతాయన్నారు. యువత అభివృద్ధికి ఎస్‌పీఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు చేయూతగా నిలుస్తుందన్నారు. అనంతరం ప్రిన్సిపల్ కాంచనలత మాట్లా డుతూ.... విద్యార్థులకు అందించిన క్రీడ సామాగ్రి ఉత్సాహన్ని పెంపొం దిస్తుందన్నారు. క్రీడరంగాన్ని ప్రోత్సాహిస్తూ ఎస్‌పీఆర్ ఫౌండేషన్ విద్యార్థులకు చేసిన సహాయం గొప్పదన్నారు. ఈకార్యక్రమంలో సామాజికవేత్త కె.దయాకర్, ఉపాధ్యాయులు దామోదర్, జాములోద్దిన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# బీసీల హక్కుల కోసం బంద్ విజయవంతం చేయాలి : తోటకూర వజ్రేష్ యాదవ్

● "కాంగ్రెస్ ఉన్నప్పుడు తెలంగాణ ఇచ్చింది.. బీజేపీ ఇచ్చిందేమిటి?" వజ్రేష్ ప్రశ్న ● "మెమెంతో మాకు అంత!" బీసీల గళం గట్టిగా వినిపించాలంటూ పిలుపు



**మేడ్చల్,జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 17):** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధం చేయాలన్న డిమాండ్‌తో బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పూర్తి మద్దతు తెలిపారు. బీసీల రాజకీయ హక్కుల సాధన కోసం ఇది చారిత్రాత్మక ఉద్యమమని ఆయన శుక్రవారం మీడియాతో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మేడ్చల్ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,... "బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల బిల్లు తీసుకువచ్చింది. అయితే బీజేపీ దీనికి అడ్డుపడుతోంది. బీసీలకు మద్దతు ఇవ్వాల్సిన బీఆర్ఎస్ కూడా అదే దారిలో నడుస్తోంది. ఈ రెండు పార్టీలు బీసీ వర్గాల హక్కులను తుంగలో తొక్కుతున్నాయి," అని ఆయన తీవ్రంగా విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉన్నప్పుడు తెలంగాణ ఇచ్చింది. ఇప్పుడు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది%ొ% కానీ తెలంగాణకు ఏమిచ్చింది? ప్రజలు ఒకసారి ఆలోచించాలి," అన్నారు. బీసీలకు న్యాయం చేయగల ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

"ఈ బంద్ వ్యక్తుల ప్రయోజనం కోసం కాదు, బీసీ సమాజ ప్రయోజనం కోసం. ఇది మన వర్గాల హక్కులు, గౌరవం, భవిష్యత్తు కోసం జరుగుతున్న సామూహిక పోరాటం. బీసీ వర్గాల గళం ఈ రోజు బలంగా వినిపించాలి," అన్నారు.

"'మెమెంతో మాకు అంత!' అని ప్రతి బీసీ యువకుడు, కార్యకర్త గళం ఎత్తి పలకాలి. ఈ బంద్ బీసీ వర్గాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలవాలి," అని ఆయన పిలుపునిచ్చారు.

"బీసీల న్యాయహక్కుల కోసం అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక సంస్థలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు కలిసి కట్టుగా బంద్‌లో పాల్గొని తమ ఐక్యతను చాటాలి.

మేడ్చల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొని బంద్‌ను ఘనవిజయవంతం చేయాలి," అని వజ్రేష్ అన్నారు. అంతేకాక, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇప్పటికే బంద్‌కు పూర్తి మద్దతు ప్రకటించినట్లు ఆయన గుర్తుచేశారు.

"ఇది బీసీల గళం గట్టిగా వినిపించే రోజు.. బీసీ సమాజ బలం చాటే సమయం," అని తోటకూర వజ్రేష్ యాదవ్ ఆకాంక్షించారు.

# సుప్రీం చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలి

▸▸ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)**
భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ అన్నారు. సీజేఐపై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో,తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి ధర్నా చేశారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ.. దాడి చేసిన వ్యక్తిని రాజ్యాంగ దాడిగా పరిగణించి తక్షణమే అరెస్ట్ చేసి,చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్రాములు, అధికార ప్రతినిధి నల్లమల్ల మొగులయ్య, ప్రధాన కార్యదర్శి కొదురుటి భాను ప్రకాష్, కార్యదర్శి రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంబు వెంకటయ్య, మండల దళిత సంఘం కోశాధికారి శివ్వని చుక్కయ్య, ఎమ్మార్పీఎస్ సలహాదారులు నాగని బిచ్చయ్య, డైరెక్టర్ నాగని ఎల్లయ్య, మాజీ డైరెక్టర్ కామన్ పల్లి వెంకటయ్య, మాజీ గ్రామ సంఘం అధ్యక్షులు దండు వెంకటయ్య, జట్టిగల వెంకటయ్య, దళిత సంఘం నాయకులు బైండ్ల రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ చంద్రయ్య, శివని శ్రీనివాస్, చౌడపూర్ జంగయ్య, బక్కని శ్రీనివాస్, మేకుల భీమయ్య, దొమ్మ వెంకటయ్య, పోతగల పెద్ద గోపాల్, శివాని నర్సిములు, సాలేటి వెంకటయ్య, నాగని వెంకటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# "మీ సమాచారం ప్రాణాలను కాపాడగలదు!'

● మత్తు మందుల అక్రమ తయారీ, విక్రయాలపై ప్రజల సహకారం అవసరం ● అసిస్టెంట్ డైరెక్టర్ డా. బి. లక్ష్మి నారాయణ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్, 17):** మత్తు మందుల దుర్వినియోగం ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ డా. బి. లక్ష్మి నారాయణ తెలిపారు. అవలంబన కలిగించే (హాబిట్ ఫార్మింగ్) మందులు మరియు నిషేధిత ఔషధాల అక్రమ తయారీ, విక్రయాలను అరికట్టడంలో ప్రజల సహకారం అత్యవసరమని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా డా. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, "మత్తు మందుల అక్రమ తయారీ, విక్రయాలు సమాజాన్ని మత్తు వ్యసనానికి గురి చేస్తున్నాయి. ఒక పౌరుడి అప్రమత్తత ప్రాణాలను కాపాడగలదు. ఎక్కడైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే మాకు తెలియజేయండి. ప్రజల సహకారమే మా బలం," అని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే మత్తు మందుల దుర్వినియోగాన్ని అరికట్టగలమని ఆయన పేర్కొన్నారు.డీసీఏ ప్రజలకు పిలుపునిస్తూ, క్రింది చట్టవిరుద్ధ చర్యలను గమనించిన వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించింది. నివాస, వాణిజ్య లేదా పారిశ్రామిక ప్రాంతాల్లో మత్తు మందుల అక్రమ తయారీ, ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల విక్రయం, అబార్షన్ కిట్లు లేదా నిషేధిత ఔషధాల అమ్మకం, అలాగే మందులకు సంబంధించిన ఇతర అక్రమ కార్యకలాపాలను గమనించిన వెంటనే నివేదించాల్సిందిగా కోరింది.

సమాచారం ఇవ్వడానికి డీసీఏ అనేక మార్గాలను అందుబాటులో ఉంచింది. టోల్‌ఫ్రీ నంబర్ 1800-599-6969 (ఉద్యోగ దినాల్లో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 వరకు) కాల్ చేయవచ్చు. అలాగే dcatelangana@gmail.com కు ఇమెయిల్ పంపవచ్చు. అదనంగా అధికారిక X(ట్విట్టర్) హ్యాండిల్ ఏDCATelangana ద్వారా కూడా సమాచారం అందించవచ్చు. సంబంధిత డ్రగ్స్ ఇన్స్పెక్టర్ లేదా అసిస్టెంట్ డైరెక్టర్‌కి నేరుగా వివరాలు ఇవ్వొచ్చు. వారి సంప్రదింపు వివరాలు అధికారిక వెబ్‌సైట్ https://dca.telangana.gov.in/keycontacts.php లో లభ్యమవుతాయి.

సమాచారం అందించే వివరాలు గోప్యంగా...:
ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని డా. లక్ష్మి నారాయణ స్పష్టం చేశారు. "సమాచారం ఇచ్చిన వారి వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బహిర్గతం చేయము. ప్రజల



సహకారం వల్ల మత్తు మందుల అక్రమ తయారీ, విక్రయాలను అరికట్టగలుగుతాము," అని తెలిపారు. మత్తు మందుల దుర్వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల్లో అప్రమత్తత పెంచేందుకు డీసీఏ "చూసారా? అడ్డుకోండి!" అనే నినాదాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. "మత్తు మందుల వ్యసనం ఒక సామాజిక వ్యాధి. దాన్ని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత. మనం కలిసి ముందుకు సాగితేనే ప్రజారోగ్యాన్ని రక్షించగలుగుతాం," అని డా. లక్ష్మి నారాయణ తెలిపారు. తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ప్రజల సహకారంతో చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టి, రాష్ట్ర ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. "ప్రతి సమాచారం విలువైనది. ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలి. మీ జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదు," అని పేర్కొన్నారు.




# పాఠశాలల్లో మౌలిక వసతుల పరిశీలన

● జవహర్‌నగర్, బాలాజీనగర్ జెడ్పీ హైస్కూల్‌లను సందర్శించిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్,(అక్టోబర్, 17):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా విద్యాశాఖాధికారిణి విజయ కుమారి, స్థానిక మున్సిపల్ కమిషనర్‌తో కలిసి జవహర్‌నగర్, బాలాజీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా పాఠశాలల్లోని మౌలిక వసతులను వారు సమీక్షించారు. విద్యార్థుల అభ్యసన వాతావరణం, తరగతి గదుల వినియోగం, పాఠశాల శుభ్రత, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటంతో అదనపు టాయిలెట్లు, కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ అవసరాలను గుర్తించారు. వాటికి సంబంధించిన ఎస్టిమేషన్లు వెంటనే సిద్ధం చేయాలని, పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను రాధిక గుప్తా ఆదేశించారు. తదుపరి ఆమె పాఠశాలలో ఏర్పాటు చేసిన వివిధ ల్యాబ్‌లను పరిశీలించారు. ముఖ్యంగా ఏఆర్ విఆర్ ల్యాబ్‌ను సందర్శించి విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు. విద్యార్థులు నూతన సాంకేతికతలను ఉపయోగించి తమ అభ్యసన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా రాధిక గుప్తా మాట్లాడుతూ, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులను మరింత మెరుగుపరచి విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందుకోసం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

## గవర్నర్ విష్ణు దేవ్ వర్మను కలిసిన
# ఎకో- ఫాన్ సొసైటీ ప్రతినిధులు...



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):** ఎకో-ఫాన్ సొసైటీ ముఖ్య నిర్వాహక అధికారి మెట్టు సాయి సంపత్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్ ఆవుటి, సభ్యులు తలారి విక్రం శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంస్థ చేపట్టిన "ఆక్రమిత విదేశీ కలుపు మొక్కలు అయిన వయ్యారి భామ, బూడిద అల్లము, గుర్రపుడెక్క, ముళ్లపు అలము, యిగడ మొదలగు విదేశీ కలుపు మొక్కల నిర్మూలన అవగాహన కార్యక్రమం" గురించి గవర్నర్‌కు వివరించి, వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవ్వాలని గౌరవంగా ఆహ్వానించారు.

సంస్థ తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (SDGs) అనుసంధానంగా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించింది. ఈ కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, వాతావరణ చర్యలు, సుస్థిర వ్యవసాయం, గ్రామీణ జీవనోపాధులు మరియు యువజన అవగాహన వంటి అంశాలను కవర్ చేస్తున్నాయి. తెలంగాణ మరియు భారతదేశానికి సుస్థిరమైన, పర్యావరణ సమతుల్య భవిష్యత్తును నిర్మించడానికి సంస్థ చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు.

## అప్పారెడ్డిపల్లి శివారు అక్రమ వెంచర్‌లో
# హద్దురాళ్ళ తొలగింపు



అక్రమ వెంచర్‌లో హద్దురాళ్ళను తొలగింపజేస్తున్న ఎంపిఓ, కార్యదర్శి



అక్రమ వెంచర్ తొలగింపు గురించి వివరిస్తున్న ఎంపిఓ వేజన్న

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17):** మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి శివారు సర్వే నెంబర్‌లు 117/3, 117ఇ లలోని 4ఎకరాల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండ ఏర్పాటుచేసిన అక్రమ వెంచర్ గురించి ఇటీవలే సూర్య దినపత్రిక వెలుగులోకి తెచ్చిన విషయమే. ఈ మేరకు స్పందించిన మండల పంచాయతి అధికారి వెజన్న, గ్రామ కార్యదర్శి వినోద్‌లు మూడు రోజుల్లో వెంచర్ ఏర్పాటుకు సంబంధించిన డాక్యుమెంట్లు, లేఅవుట్ అనుమతులు మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని సదరు వెంచర్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినప్పటికి వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో శుక్రవారం మండల పంచాయతి అధికారి వేజన్న, గ్రామ కార్యదర్శి వినోద్‌లు పంచాయతి సిబ్బందితో కలిసి అక్రమ వెంచర్‌లోని హద్దురాళ్ళను తొలగించి గ్రామపంచాయతికి తరలించారు. ఈ సందర్భంగా ఎంపిఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు. కొనుగోలుదారులు కూడ తాము కొనాలనుకుంటున్న భూములు, స్థలాలకు సంబంధించి సమగ్ర వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాకే కొనుగోలు చేయాలని సూచించారు.

# దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన బిజెపి

- తిరునల్వేలి ఎంపీ రాబర్ట్ బ్రోస్





**ఆమనగల్లుమేజర్ న్యూస్ ( అక్టోబర్ 17)**

పార్లమెంట్ ఎన్నికలలో దొంగ ఓట్లతో బిజెపి అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ అధికారం చేజారినదని తిరునల్వేలి ఎంపీ రాబర్ట్ బ్రోస్ చెప్పారు. రాహుల్ గాంధీని ఆదర్శంగా తీసుకొని దేశంలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షునిగా సమర్థవంతమైన, పారదర్శకమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం సాయంత్రం ఆమనగల్లులో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష ఎన్నిక అభిప్రాయ సేకరణలో భాగంగా పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన, బీసీలకు 42% రిజర్వేషన్లు దేశానికి రోల్ మోడల్‌గా నిలిచి అన్ని పార్టీలు రిజర్వేషన్ల జపం చేస్తున్నాయని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుందని చెప్పారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ కమలం, గులాబీ పువ్వులు రెండు ఒక్కటేనని తాము వేరని ప్రజల చెవిలో పూలు పెడుతున్నాయని విమర్శించారు.బీసీ రిజర్వేషన్లు సాధించి ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు వెళ్తుందని తెలిపారు. మరోసారి రేవంత్ రెడ్డిని సీఎం చేసేందుకు పటిష్టమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. డిసిసి అధ్యక్షుల ద్వారానే ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు స్థానిక ఎన్నికలలో టికెట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీలో ప్రతిష్టాత్మకంగా మారిన డిసిసి అధ్యక్ష పదవిని ప్రతి కార్యకర్త అభిప్రాయం మేరకే ఎంపిక ఉంటుందని వివరించారు. సమావేశంలో ఏఐసిసి నాయకులు శివ సుబ్రహ్మణ్యం, డిసిసి అధ్యక్షులు నర్సింహారెడ్డి, పిసిసి నాయకులు రామ్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## నేడు ఆదర్శ పాఠశాలల్లో ఖోఖో పోటీలు

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17):**

చేవెళ్ల ఆదర్శ పాఠశాల ఆవరణలో నేడు శంకర్‌పల్లి జోనల్ స్థాయి 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఖోఖో టోర్నమెంట్ పోటీలు, సెలక్షన్లు జరుగుతాయని జోనల్ కార్యదర్శి ప్రభాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 69వ ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి టోర్నమెంట్‌లో భాగంగా ఖోఖో పోటీలు చేవెళ్లలో నిర్వహిస్తున్నట్లు, ఈ పోటీలు చేవెళ్ల, శంకర్‌పల్లి ఎంఈవోలు పురన్‌దాస్, అక్బర్ ఆధ్వర్యంలో కొనసాగుతాయని, రెండు మండలాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నవచ్చుని, ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జిల్లాస్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో పాల్గొనే ఆయా పాఠశాలల విద్యార్థులు బోనాఫైడ్, ఆధార్‌కార్డు, ఎల్‌జీబీలీటీ ఫాం నింపి ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు 9912183921కు సంప్రదించాలన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు

- కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచనలు
- జిల్లా మేనేజర్ సుగుణ బాయి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్,(అక్టోబర్ 17) :** పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి శుక్రవారం ఏదులాబాద్, మాదారం మరియు ప్రతాపసింగారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కొనుగోలు కేంద్రాల రికార్డులను పరిశీలించి, కొనుగోలు కార్యక్రమం పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా, ఆమె మాట్లాడుతూ, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగాలని సూచించారు. ఇందుకోసం తగినంత హమాలీలను నియమించి, తూకం పూర్తయిన వెంటనే ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదే విధంగా, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ మీటర్లు వంటి అవసరమైన పరికరాలను కొనుగోలు కేంద్రాల్లో సమృద్ధిగా ఉంచాలని ఇన్‌ఛార్జ్‌లకు ఆదేశాలు జారీచేశారు. ధాన్యం కొనుగోలు అనంతరం రైతుల వివరాలను ట్యాబ్ ద్వారా వెంటనే ఆన్లైన్‌లో నమోదు చేయాలని, దీనివల్ల పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు.

రైతులు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలోపు మొత్తాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని సుగుణ బాయి తెలిపారు. రైతుల సౌకర్యం కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## సిపిఆర్ విధానంపై అవగాహన కలిగి ఉండాలి
### మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్



సిపిఆర్ విధానంపై అవగాహన కల్పిస్తున్న 108 సిబ్బంది

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17)**

సిపిఆర్ విధానంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసులకు సిపిఆర్ విధానంపై 108 సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అకస్మాత్తుగా గుండె పని చేయడం ఆగిపోయినప్పుడు వెంటనే సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్, ఈఎంటి చంద్రశేఖర్, నరేష్, కృష్ణయ్య, పోలీసులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి సొంతింటి కల సహకారం చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

- కేశవరంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్.



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్,17)**
ఇల్లు లేని ప్రతి ఒక్కరికి సొంతింటి కల సహకారం చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వప్నమని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు.శుక్రవారం ముడుచింత లపల్లి మున్సిపాలిటీ, కేశవరం గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసిఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ఇళ్లను అందించిందని తెలిపారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లక్షలాది మంది పేద కుటుంబాలకు లబ్ధి కలిగిందని చెప్పారు.లబ్ధిదారులు మాట్లాడుతూ రూ 5 లక్షలతో తమకు సొంతిల్లు కలగజేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోనే మహేందర్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, అలియాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ రంగంలో కొత్త దిశగా అడుగు

- సెయింట్ పీటర్స్‌లో 'జియోటెక్నికల్ స్టూడెంట్ చాప్టర్' ప్రారంభం




**మేడ్చల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):**
మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ (IGS) విద్యార్థి చాప్టర్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన IGS హైదరాబాద్ చాప్టర్ సెక్రటరీ డా. హరిప్రసాద్ చెన్నారపు మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లో జియోటెక్నికల్ రంగం ప్రాధాన్యం, భూసంరచన విజ్ఞానానికి ఉన్న అవకాశాలు గురించి వివరించారు. భవిష్యత్తులో సివిల్ ఇంజనీరింగ్‌లో ఈ విభాగం మరింత ప్రాధాన్యత పొందుతుందని విద్యార్థులకు సూచించారు.

కాలేజీ ప్రిన్సిపాల్ డా. రామస్వామి రెడ్డి "బి.టెక్ తర్వాత సివిల్ ఇంజినీరింగ్ రంగంలో ఉన్న అవకాశాలు, ప్రయోజనాలు" అనే అంశంపై విశదంగా ప్రసంగించారు. కన్స్ట్రక్షన్ రంగంలో అత్యధిక ఆదాయం పొందుతున్న ఇంజినీర్లను ఉదాహరణగా చూపించి, విద్యార్థులను ప్రేరేపించారు. కార్యక్రమాన్ని డా. పి. రాజశేఖర్, ఎం. వెంకటేశ్ రెడ్డి సమన్వయం చేశారు. సివిల్ విభాగాధిపతి డా. ఎం.సి. వెంకట సుబ్బయ్య విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కాలేజీ పి.ఆర్.ఓ. రవి సుధాకర్, డైరెక్టర్లు టి. సరోజా రెడ్డి, టి. అనురాగ్ రెడ్డి, సెక్రటరీ టి.వి. రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. సివిల్ విభాగ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని చాప్టర్ ప్రారంభాన్ని విజయవంతం చేశారు.

# పెద్ద చెరువు వ్యర్థాల తొలగింపు

- జెసిపీ సహాయంతో తూముకుంట మున్సిపల్ చర్యలు
- పర్యాటకులు, ప్రజల్లో సంతోషం

**శామీర్ పేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 17):** "శామీర్ పేట్ పెద్ద చెరువు వ్యర్థాల మయం... దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు" అనే శీర్షికతో (అక్టోబర్, 17) సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు ప్రారంభించారు. శుక్రవారం ఉదయం నుంచే జెసిపీ యంత్రం సహాయంతో చెరువులో పేరుకుపోయిన వినాయక నిమజ్జన వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రత పనులు కొనసాగించడంతో పాటు మిగిలిన చెత్తను కూడా తరలించారు. పత్రిక కథనానికి వెంటనే స్పందించిన తూముకుంట మున్సిపల్ అధికారులపై స్థానిక ప్రజలు, పర్యాటకులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు పరిసరాలు మళ్లీ శుభ్రంగా మారడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, "మీడియా వల్ల సమస్య పరిష్కారం అయ్యింది" అని అభిప్రాయపడ్డారు.





సూర్య
www.suryaa.com
17 Oct 2025 - Page 11

శామీర్‌పేట పెద్ద చెరువు వ్యర్థాల మయం

దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు!

- వినాయక, దుర్గామాత నిమజ్జనాల తరువాత చెరువు చెత్తతో కప్పుకుంది
- మున్సిపల్ అధికారులు చేతులు ఎత్తేశారు శుభ్రతకు ప్రజల డిమాండ్

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 16):
తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్‌పేట పెద్ద చెరువు ప్రస్తుతం చెత్తకుప్పలా మారిపోయి ప్రజలు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వినాయక చవితి, దుర్గామాత నవరాత్రి నిమజ్జనాల అనంతరం చెరువులో పేరుకుపోయిన పూలమాలలు, విగ్రహ అవశేషాలు, ప్లాస్టిక్ వస్తువులు ఇంకా తొలగించకపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. చెరువులోని నీరు కలుషితమై మలిన జలాలుగా మారిపోగా, పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి.

నిమజ్జనాల తర్వాత నిర్లక్ష్యం:
ఇటీవలి వినాయక చవితి సందర్భంగా మండల పరిసర గ్రామాల ప్రజలతో పాటు నగరవాసులు కూడా పెద్ద సంఖ్యలో వచ్చి గణనాథ విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. ఆ తర్వాత దుర్గామాత నవరాత్రులలో కూడా అమ్మవారి విగ్రహాలను ఇక్కడే నిమజ్జనం చేశారు. నిమజ్జన సమయంలో ఏర్పాట్లపై అధికారులు చూపిన చురుకుదనం అనంతరం పూర్తిగా కనుమరుగైందని స్థానికులు వాపోతున్నారు.

పర్యాటకులకు ఇబ్బందులు, ప్రజల అసహనం:
ఇటీవలి వర్షాలతో చెరువు నీరు నిండిపోవడంతో పాటు, వ్యర్థాలు తేలుతూ చెరువు అంతా చెత్తతో కప్పుకుపోయింది. చెరువుకు ఆనుకుని ఉన్న రాజీవ్ రహదారి పక్కన వాహనదారులు కుటుంబ సభ్యులతో కాసేపు ఆగి విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, దుర్వాసనతో తట్టుకోలేక వెనుదిరుగుతున్నారు. పర్యాటకులు, స్థానికులు చెరువు పట్ల ఉన్న నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు.



## బ్యాలెట్ ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(అక్టోబర్ 17):** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించే ఎన్నికల ద్వారా హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నిక నిర్వహించారు. హెడ్ బాయ్‌గా దీపక్ రెడ్డి, హెడ్ గర్ల్‌గా అనురాధను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో బ్యాలెట్ పేపర్‌చే ఏవిదంగా ఎన్నికలు జరుగుతాయి అని విద్యార్థులకు అవగాహన కల్పించి హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ ఏమ్ శ్రీహరి రెడ్డి,ఉషాన్న, అనీష్, బసవలింగమ్మ, నారాయణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

### మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య



**ధారూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకై నేడు తలపెట్టిన బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోని ప్రజలు అందరూ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

## నేటి బంద్‌ను విజయవంతం చేద్దాం...

### బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య యాదవ్



ధారూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ, బిసి సంఘాలు నేడు తెలంగాణ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయి. శనివారం తలపెట్టిన "బీసీ బంద్" కు బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య యాదవ్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఓయూ కాలనీ అధ్యక్షుడిగా నోముల మహేందర్ రెడ్డి



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 17):**
చౌదరిగూడ ఓయూ కాలనీ కమిటీ నూతన అధ్యక్షుడిగా నోముల మహేందర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఓయూ కాలనీ ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా నోముల మహేందర్ రెడ్డి ప్రత్యర్థి పై భారీ ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా ధరావత్ వెంకటేష్ నాయక్, ఎండి. అబ్దుల్ అమీద్, ఎన్. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఎండి. అబ్దుల్ మఖసుద్, సహాయ కార్యదర్శిగా రవీందర్ గౌడ్, సయ్యద్ సమీర్, కోశాధికారిగా జి. రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నిత్యం కాలనీ ప్రజలతో మమేకమై కాలనీ అభివృద్ధికి తోడ్పడతామని నూతన కార్యవర్గం పేర్కొన్నారు.

# తెలంగాణ బంద్‌కు అందరు సహకరించాలి : నిరంజన్



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17 ): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ తో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నేటి తెలంగాణ రాష్ట్ర బంద్‌కు ప్రజలందరూ సహకరించాలని టీజేఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సామ నిరంజన్ పిలుపునిచ్చారు.బుధవారం యాచారం మండల కేంద్రం లో నిరంజన్ మాట్లాడుతూ... బీ సీ సంఘాల జేఏసీ తలపెట్టిన బంద్ లో బీ సీ వర్గ ప్రజలంతా పాల్గొనాలని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల,కళాశాలలు, వ్యాపార సముదాయాలు, వాణిజ్య సంస్థలు,కంపెనీలు, దుకాణాలు, ప్రతి ఒక్కరూ బంద్‌కు సహకరించి బీ సీ లకు మద్దతునివ్వాలని కోరారు. బీసీ ప్రజలు బంద్ ను విజయవంతం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# నేడు బిసి బంద్‌ను విజయవంతం చేద్దాం

**- మండల బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:17): బి సి రిజర్వేషన్లపై నేడు రాష్ట్ర బంద్ ను తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్అధ్యక్షుడు ధీమా గణేశ్ కోరారు. బంద్ కు బి ఆర్ ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తామని ధీమా గణేశ్ అన్నారు. మండలంలో నీ అన్ని పార్టీల బి సి నాయకులు కార్యకర్తలు కదలిరావాలని ఆయన తెలిపారు. గత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూడా అప్పటి అసెంబ్లీలో బి సి. బిల్లును ఆమోదించారని, ఆ బిల్లును గవర్నరుకు పంపించి, రాష్ట్రపతి ఆమోదం కొరకు పంపించారని ధీమా గణేశ్ తెలిపారు. అక్కడ కొన్ని అనివర్యకరణల బిల్లు ఆమోదం పొందలేదు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా బి సి లు అందరూ ఏక తాటిపైకి రావాలని కోరారు. మన బి సి లు ఐకమత్యంతో పోరాడి, కొట్లాడైన జనాభా లెక్కల ప్రకారం మన బి సి లకు వచ్చే చట్టపరంగా రావాల్సిన బి సి రిజర్వేషన్లు సాధించాలని అప్పుడే బి సి లకు న్యాయం జరుగుతుందని ధీమా గణేశ్ అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం 9 జి ఓ. సెడ్యుల్ ను కేంద్రానికి పంపించారు అని ఆయన అన్నారు. ఏదిఏమైనా 9 వ సెడ్యూల్ ను చేర్పించి పార్లమెంట్. లో బి సిబిల్లును ఆమోదించే వరకు బి సి లు ఎవ్వరూ నిద్ర పోవద్దని బి సి రిజర్వేషన్ల 42 శాతం సాధించాలని ధీమా గణేశ్ పిలుపునిచ్చారు.

## పబ్బం గడుపుకోవడానికే అయితే బీసీలు ఊరుకునేదే లేదు : కొండాపురం జంగయ్య



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17): తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, కోర్టు కేసులు, గవర్నర్ ఆమోదం, చట్ట సవరణలు అంటూ కాలం వెల్లదీస్తుందని నందివనపర్తి బీ ఆర్ ఎస్ నాయకుడు కొండాపురం జంగయ్య విమర్శించారు. శుక్రవారం మేజర్ న్యూస్ తో జంగయ్య మాట్లాడుతూ... బీసీ సంఘాల ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని, బీసీ వాదాన్ని అందరికీ వినిపించాలని పిలుపునిచ్చారు. నిజమైన ప్రేమ బీసీలపై ప్రభుత్వానికి ఉంటే ఎన్నికల నోటిఫికేషన్ ముందే చట్ట సవరణలు, ఆమోదాలు, కోర్టు కేసుల వ్యవహారాలు తెలియవా అని ప్రశ్నించారు. అన్ని తెలిసి కూడా తమ పబ్బం కడుపుకోవడానికే బీసీల రిజర్వేషన్ విషయం ముందర వేసుకుంటే, మున్ముందు ప్రభుత్వానికి తిప్పలు తప్పదని, బీసీలు ఊరుకునేదే లేదని హెచ్చరించారు.

# మేమెంతో మా కంతా

**ఎంమండల బీసీ సంఘం అధ్యక్షులు బండ ఆంజనేయులు**



కందుకూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17): తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ఎంత జనాభా ఉంటే అంత వాటా ఇవ్వాల్సిందేనని కందుకూరు మండలం బీసీ సంఘం అధ్యక్షులు బండ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలతో ఓట్లు వేయించుకొని సీట్లలో కూర్చుని పరిపాలన కొనసాగిస్తూ అన్యాయం చేస్తున్నార ఆరోపించారు. ముఖ్యమైన ప్రభుత్వ, రాజకీయ పదవులు, కార్పొరేషన్ పదవుల్లో కూడా అన్యాయం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా బీసీ బడ్జెట్ సంవత్సరానికి 20 వేల కోట్లు రూపాయలు కేటాయిస్తూ ప్రకటించారని, కానీ నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. బడుగు బలహీన విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ రాక ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, గురుకుల పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బీసీలను చిన్నచూపు చూశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక కూడా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని పేర్కొన్నారు. ఓట్ల పేరుతో బీసీలను మభ్యపెట్టి రాజకీయం చేస్తున్నారే తప్ప మంత్రి పదవులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్, స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేయడానికి రాజకీయ పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని అంజనేయులు పేర్కొన్నారు. నేటి బంద్ లో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బీసీల రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం నిష్పక్షపాతంగా ఉంది : నెర్రె శ్రీశైలం



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17 ): తెలంగాణ ప్రభుత్వం బీసీల 42 శాతం రిజర్వేషన్ విషయం లో నిష్పక్షపాతంగానే నిర్ణయం తీసుకుందని నందివనపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నెర్రె శ్రీశైలం అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మేజర్ న్యూస్ తో శ్రీశైలం మాట్లాడుతూ... గతం లో ఏ ప్రభుత్వం బీ సీలను పట్టించు కోలేదని, బీ సీ ల అభివృద్ధి ని కొరోకుంటూ, వారి అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బీసీల అభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాయని అన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజకీయాలతో సంబంధం లేదని, ప్రతిపక్ష పార్టీలు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు. బీసీల బతుకుల్లో వెలుగులు నింపాలనే చిత్తశుద్ధితో కాంగ్రెస్ పనిచేస్తోందని, అడ్డుకునే ప్రయత్నం మానుకోవాలని, బీ సీ ల సమస్య పై ప్రతి పక్ష పార్టీ లు తమ చిత్త శుద్ధి చాటుకోవాలన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17): మండల పరిదిలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన కాడమోని గంగమ్మ భర్త బాల కిష్టయ్య శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందింది. గంగమ్మ మృతి విషయం తెలుసుకున్న దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైల వారి అనుచరులతో మృతురాలి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి, బాదిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాదిత కుటుంబానికి తన వంతు సహాయంగా 3వేల రూపాయలు అందజేశారు. రామకృష్ణ పురం గ్రామానికి చెందిన శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి 4వేయిల రూపాయలు, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి 3వేయిల రూపాయలు మొత్తం10వేయిల రూపాయలు అర్థిక సహాయం మృతురాలి కుమారులు కాడమోని పోచయ్య, కాడమోని ఆంజనేయులుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ కాడమోని రవి, గంగపుత్ర సంఘం అధ్యక్షులు అంబటి రమేష్, ఉపాధ్యక్షులు కాడమోని వెంకటేష్, మాజీ అధ్యక్షులు అంబటి కృష్ణయ్య, అంబటి లింగయ్య, అంబటి లక్ష్మయ్య, అంబటి జంగయ్య, అంబటి రమేష్, అంబటి బిక్షపతి, కాడమోని నర్సింహా, అంబటి శ్రీను, అంబటి సాయిలు, అంబటి శ్రీను, గుంటి గౌరీ శంకర్, గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్ష ఎన్నిక అభిప్రాయ సేకరణ






గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్17)రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుల ఎన్నిక సందర్భంగా అభిప్రాయ సేకరణ శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల పి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి సభ్యులు ఎంపీ రాబర్ట్ బ్రూస్, పిసిసి ఉపాధ్యక్షులు వినయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. అభిప్రాయ సేకరణలు గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని వారి అభిప్రాయాలను ఓటింగ్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గండిపేట్ మండల అధ్యక్షులు యాదమ అశోక్ యాదవ్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి, తలారి ప్రేమ్ కుమార్, భోగాల శ్రీనివాస్, దప్పు నవీన్ కుమార్, అంకం శ్రీనివాస్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గవాయ్ పై జరిగిన దాడికి యాచారంలో నిరసన



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17): సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడిని ఖండిస్తూ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ యాచారం మండల అధ్యక్షుడు మూలి మహేష్ మాదిగ అధ్యక్షతన తహసిల్దార్ అయ్యప్పకు వినతి పత్రం అందించారు. నల్ల జెండాలు, బ్యాడ్జీలు ధరించి గావాయ్ పై దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు యాచారం జంగయ్య, ఉపాధ్యక్షుడు కొమ్ము రాములు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బోడ కృష్ణ, ఎం ఎస్ ఎఫ్ నియోజకవర్గ ఇంచార్జి కందికంటి జగన్, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మస్కు యాదగిరి, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కందుకూరు కొండల్, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ నంది వనపర్తి శాఖ అధ్యక్షుడు మూలి వెంకటేష్, మస్కు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పహాడీ షరీఫ్ ఏఈ ఎల్.వి సత్య నారా యణ ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీరామ కాలనీ 11కెవి ఫీడర్ నిర్వ హణలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా, ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు శ్రీరామ కాలనీ, పులిగుట్ట, విజయలక్ష్మి గార్డెన్, శ్రీరామ కాలనీ బస్ స్టాప్, వడ్డెర బస్తి, రామ మందిరం తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. కావున శ్రీరామ కాలనీ ప్రజలందరూ సహకరించాలని ఏఈ ఎల్ వి సత్యనారాయణ కోరారు.

## జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిజీగా బీఆర్ఎస్ నేతలు - ముస్లింలను కలిసి మద్దతు కోరిన మౌలాలి బీఆర్ఎస్ నేతలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జూబ్లిహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మౌలాలికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో మౌలాలికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, అమీనుద్దీన్, ఇబ్రహీం, బుద్ధి నర్సింగ్ రావు, నవాబ్ తదితరులు శ్రీ నగర్ కాలనీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా మసీదుల వద్ద ముస్లింల ను కలిసి వారి మద్దతు కోరారు.ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరో మారు బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను వివరిస్తూ, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను బీఆర్ఎస్ నాయకులు అడిగి తెలుసుకున్నారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

- “ చీఫ్ జస్టిస్ దళితుడని ఈ దాడి జరిగిందా..రాగళ్ల ఉపేందర్ మాదిగ ప్రశ్న..” - “దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్”





బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17): బాలాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి పై జరిగిన దాడికి నిరసనగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నల్ల రిబ్బన్లు ధరించి న్యాయ వ్యవస్థకు మద్దతుగా మౌన నిరసన తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బోర్ర రవి మాదిగ మాట్లాడుతూ..సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై బూటు విసిరిన అడ్వకేట్ రాకేష్ కిషోర్‌ని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి. ఇది వ్యక్తిగత దాడి కాదు, న్యాయ వ్యవస్థపైన, రాజ్యాంగ స్ఫూర్తిపైన దాడి, అని పేర్కొన్నారు.

చీఫ్ జస్టిస్ గవాయి దళితుడని దాడి జరిగిందా అని నాయకులు అన్నారు.

అగ్రకులానికి చెందినవారు అయి ఉంటే ఈ దాడి జరిగేది కాదు. ఆయన దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగింది. ఇది దళితుల ఆత్మగౌరవాన్ని తాకే ఘటన. పది రోజులు గడిచినా నిందితుడిపై కేసు నమోదు చేయకపోవడం, అరెస్ట్ చేయకపోవడం పోలీసు వ్యవస్థ వైఫల్యం, అని మండిపడ్డారు.

దాడి ఘటనను సుమోటోగా స్వీకరించాలి

రాగళ్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేస్తూ, ఇతర అంశాలపై సుమోటో కేసులు నమోదు చేసే న్యాయ వ్యవస్థ, చీఫ్ జస్టిస్‌పైన దాడి జరిగినా ఎందుకు మౌనంగా ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు, వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఈ ఘటన వెనుక ఉన్న శక్తులను బయటపెట్టాలని అన్నారు.దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన అక్టోబర్ 27న మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27న హైదరాబాదులో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహిస్తామన్నారు. నిందితుడు అరెస్ట్ అయ్యే వరకు, దళితులకు భద్రత కల్పించే వరకు పోరాటం ఆగదు, అని వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ మాదిగ, డీకే నరసింహ మాదిగ, సిపిఎం నాయకుడు శేఖర్ యాదవ్, జనార్ధన్ మాదిగ, మస్కూరి శ్రీశైలం, ఈర్లపల్లి కిష్టయ్య, వంకా ఉపేందర్, చింతల్ల చిన్న, బి. రమేష్ చింటూ, మహిళా నాయకురాలు జై ఇంద్ర, జంబుల అరుణ, విజిలెన్స్ ఇన్‌ఛార్జ్ చిచ్చా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ‘జూబ్లీహిల్స్’ ఓ ప్రయోగశాల!–గోపరాజు రవి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః రాజకీయాల పట్ల ఆసక్తి చూపుతున్న యువతకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓ ‘ప్రయోగశాల’ అని ‘తెలుగురాజ్యం కల్చరల్ ఫౌండేషన్’ అధ్యక్షులు గోపరాజు రవికుమార్ అన్నారు.ఎన్నికల్లో పోటీ చేయడం, ప్రచారం, ఎన్నికలు జరిగే తీరు, గెలుపుకోసం ఉన్న అవకాశాలు ,ప్రత్యర్థుల నుండి వచ్చే సవాళ్ళు–తదితర అంశాలు ప్రాక్టికల్ గా తెలుసుకోవాలంటే ఔత్సాహిక యువ రాజకీయ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా చాటాలని గోపరాజురవి సూచించారు. ప్రధాన పార్టీలకు ధీటుగా యువత ఉప ఎన్నికల్లో నామినేషన్ వేసి పోటీలో నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య రక్షణ యువత చేతిలోనే ఉందని ఆయన అన్నారు.రాజకీయాల్లోకి యువ రక్తం రావాలని ,రేపటి భవితకు నేటి యువత పునాది వేయాలని కోరారు.

# విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భగవాన్ సత్యసాయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మల్లికార్జుననగర్ లో గల అప్పర్ ప్రైమరి పాఠశాలలో వెస్ట్ మల్కాజి గిరి సత్యసాయి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉచిత దంత పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హైమావతి పర్య వేక్షణలో దంత పరీక్షలం చేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు టూత్ బ్రెష్, పేస్ట్ లను పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యు రాలు డాక్టర్ రాధా, విజయలక్ష్మి, పాఠశాల నిర్వాహ కురాలు భారతి, రేణుక, భారతి, ఇందిరా, క్రిష్ణకుమారి, సునీత, శ్రీనివాస్ గౌడ్, గంగాధర్, సుబ్బా రాయుడు, వై.శంకర్రావు, ఏ.విస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చందనం చెరువు, పెద్ద చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చెయ్యాలి.. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

### “చెరువుల అభివృద్ధి కోసం రూ.4 కోట్లు 60 లక్షల నిధులు మంజూరు”



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చందనం చెరువును మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా చెరువు పరిసరాలను స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2022, 2023 సంవత్సరాల్లో చెరువుల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపించగా, వాటిని ప్రభుత్వం ఆమోదించింది. అందులో భాగంగా చందనం చెరువు అభివృద్ధికి రూ.2 కోట్లు 80 లక్షలు, అలాగే బడంగ్‌పేట్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు అభివృద్ధికి రూ.1 కోటి 80 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి, అని తెలిపారు.డ్రైనేజీ నీరు చెరువులోకి రావొద్దు, అధికారులకు ఆదేశాలు

చెరువుల శుద్ధి, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆమె సూచించారు. చందనం చెరువులో ఒక్క చుక్క డ్రైనేజ్ నీరు కూడా చేరకుండా చర్యలు తీసుకోవాలి అన్నారు. చెరువు లోపల గ్రానైట్ కట్టడం పనులు పూర్తి చేయాలి. వర్షాకాలంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, చెరువు పరిసరాలను శుభ్రంగా ఉంచాలి, అని ఆదేశించారు.వాకర్స్‌కు రాత్రి వేళల్లో ఇబ్బంది కలగకుండా లైటింగ్ సదుపాయాలు పునరుద్ధరించాలని, రోడ్డుపై తేలి ఉన్న కంకర స్థానంలో గ్రావెల్‌తో పూడ్చాలని సూచించారు.అదేవిధంగా చెరువు వద్ద విరిగిపోయిన గ్రిల్లులను మరమ్మతు చేసి, కొత్త పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు.ప్రజల సౌకర్యం కోసం అదనపు సదుపాయాలు

పిల్లల క్రీడా ప్రాంగణంలోని ఆట వస్తువులను మరమ్మతు చేసి పిల్లలకు అందుబాటులో ఉంచాలని, వాకర్స్ కోసం వర్షాకాలంలో రక్షణ కలిగించే షెడ్ ఏర్పాటుచేయాలని ఆమె సూచించారు. దోమల ఉధృతి అధికంగా ఉండటంతో తక్షణమే ఫాగింగ్ చేపట్టాలని కూడా ఆదేశించారు.ప్రజల ఆరోగ్యం, సౌకర్యం దృష్ట్యా ఈ పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలి, అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, డీ.ఈ. వేణుగోపాల్, వర్క్ ఇన్స్పెక్టర్ అశోక్, సిద్దాల అంజయ్య, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అవినాష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యం : ఏనుగుల బ్రదర్స్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యమని ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియయాలతో దీక్ష చేస్తారని, ఉదయాస్టమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారని అలాంటి అయ్యప్పలకు అన్నదానం మహాభాగ్యమని ఏనుగుల బ్రదర్స్ అన్నారు. శుక్రవారం నిజాంపేట్ లో వెలసినటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం నందు నుండి అయ్యప్ప స్వాములకు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో 41రోజులు అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురు స్వామి పాల్గొని వారి చేతుల మీదుగా అన్న ప్రసాదాన్ని వడ్డించడం జరిగింది. వారితో మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల మాధవరెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్ అవగాహన వారోత్సవం సందర్భంగా ఆకట్టుకున్న సోమాజిగూడ నర్సింగ్ కళాశాల విద్యార్థుల స్ట్రీట్ ప్లే

సోమాజిగూడ/మేజర్ న్యూస్:. సోమాజిగూడలోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీసస్సిటేషన్) పై అవగాహన కల్పించే ఉద్దేశంతో స్ట్రీట్ ప్లే (%హ్‌తీవవ్ ూశ్రీఖం%) నిర్వహించారు. అక్టోబర్ 13 నుంచి 17 వరకు జరుగుతున్న లి“%జూ=% అవగాహన వారోత్సవం”లిలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

బీఎస్సీ నర్సింగ్ 3వ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన ఈ స్ట్రీట్ ప్లే ప్రజల్లో మంచి స్పందనను రేకెత్తించింది. అకస్మాత్తుగా గుండె ఆగిన సందర్భాల్లో ప్రాణరక్షణకు సీపీఆర్ ఎంత ముఖ్యమో విద్యార్థులు సజీవంగా ప్రదర్శించారు.

ఈ కార్యక్రమం అసిస్టెంట్ ప్రొఫెసర్ పి. భగ్యలక్ష్మి మరియు ఫ్యాకల్టీ పర్యవేక్షణలో జరిగింది. కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం. సునీతా ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రజల్లో వైద్య అత్యవసర పరిస్థితులపై అవగాహన పెంచే లక్ష్యంతో ఈ చర్య చేపట్టారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. సునీతా మాట్లాడుతూ ం “సీపీఆర్ పద్ధతులు తెలుసుకోవడం ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. సమయానికి సరైన రీతిలో స్పందిస్తే ప్రాణాలు రక్షించవచ్చు. విద్యార్థులు సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణం,” అని తెలిపారు.

పి. భగ్యలక్ష్మి మాట్లాడుతూ “వైద్య విద్యార్థులు కేవలం తరగతి గదుల్లోనే కాదు, సమాజంలో అవగాహన పెంపొందించడంలో కూడా భాగస్వాములు కావాలి. ఈ స్ట్రీట్ ప్లే ఆ దిశగా ఒక మంచి ప్రయత్నం,” అన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు సీపీఆర్ దశలను, అత్యవసర సహాయం అందించే పద్ధతులను ప్రదర్శిస్తూ ప్రజలతో చురుకైన చర్చ జరిపారు. కార్యక్రమం చూసిన ప్రజలు విద్యార్థుల సేవా తపనను ప్రశంసించారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన కల్పించారు. కార్యక్రమం లో సామాజిక కార్యకర్త మహేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లుఅర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొగిలి కర్ణాకర్ నియామకం

#### ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కు కృతజ్ఞత తెలిపిన మొగిలి కర్ణాకర్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలం గాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొగిలి కర్ణాకర్ నియమి తులయ్యారు. మౌలాలి, ఈసీఐఎల్ ప్రాంత వాసు లకు సుపరిచితుడైన మొగిలి కర్ణాకర్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి దక్కడంతో శుక్రవారం మౌలాలి గాయత్రీనగర్ లో ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసు కున్నారు. హైదరాబాద్ లోని పార్క్ హయత్ హోటల్లో నిర్వహించిన సమావేశంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందుకున్న మొగిలి కర్ణాకర్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ నిర్మాత బన్నీ వాసు, శరత్ చంద్రలను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉచితంగా క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో శుక్రవారం మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేజీఎఫ్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమకుమార్ విచ్చేసి మెడికల్ క్యాంప్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందలపు సాయి బాబు చౌదరి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారని ఎంతోమందికి చేదోడు వాదోడుగా అనునిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారని కరోనా లో కూడా ఎంతోమందికి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనునిత్యం సేవలను అందించారని కొని ఆడారు ఇలాంటి వ్యక్తి రాబోయే రోజుల్లో ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఎల్లప్పుడూ నా యొక్క సహాయ సహకారాలు అందుతాయని తెలియజేశారు

## అతిథి అధ్యాపకులకు ఉన్నతి శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకం అందజేత



తలకొండపల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17) : మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎక్కువ మొత్తంలో విధ్యార్థులను చేర్పించి వారికి నాణ్యమైన విద్యను అందిస్తు కళాశాల అభివృద్ధి కృసి చేస్తున్న గెస్ట్ లెక్చరర్స్‌కు దీపావళి కానుకగా ఉన్నతి శిక్ష ఫౌండేష్‌న్ చైర్మెన్ ఎర్ర సుధాకర్‌రెడ్డి ఓక్కో లెక్చరర్స్‌కు 10వేల రూపాయల చోప్పున 8మంది అధ్యాపకులకు చెక్కులు అందజేవారు. కళాశాల అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులకు ప్రోత్సాహకాలు అందిస్తు వారికి మనోధైర్యాన్ని అందిస్తున్న ఉన్నతి శిక్ష పౌండేషన్ చైర్మెన్ ఎర్ర సుధాకర్‌రెడ్డికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కర్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ఆర్ మాధవరావు, అధ్యాపకులు సంకు పరమేష్, సంతోష్ కుమార్, విజయ్‌కుమార్, వెంకన్న, శ్రీనివాస్, గార్గేయి, పద్మ, ఉన్నతి శిక్ష ఫౌండేషన్ సెక్రెటరీ రఘుపతి, పాల్గోన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘ భవనం నిర్మాణంలో అవకతవకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘ భవనం నిర్మాణానికి ప్రభుత్వం 15 లక్షల రూపాయలు మంజూరు చేసింది. అయితే భవన నిర్మాణంలో నాణ్యతలేమి చోటుచేసుకుంటోందని, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంఘ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం. నిర్మాణంలో సిమెంట్ బదులుగా డస్ట్ వాడుతూ గోడలు కడుతున్నారు. ఈ విషయం పై పలు సార్లు అధికారులను సమాచారం ఇచ్చినా ఎవరూ పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నారు.గోడలకి డస్ట్ వాడితే అవి ఎంతకాలం నిలబడతాయి...? ప్రభుత్వం స్పష్టంగా డస్ట్ వాడరాదని జీవో ఇచ్చింది. అయినా ఇక్కడ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని గ్రామస్థులు మండిపడ్డారు.ఇక కాంట్రాక్టర్ మాత్రం 15 లక్షలు భవనం పూర్తికి సరిపోవు అని వాదిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయంపై తక్షణ విచారణ జరిపి, నాణ్యతతో నిర్మాణం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వారు జల్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్‌కు విన్నవించారు.

## కామోజీ తిరుపతయ్య ఆరోపణపై స్పష్టమైన వివరణ



- "నేను ఎలాంటి కబ్జా చేయలేదు..."
- "కొందరు వ్యక్తులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదు"
- "లేనిన్ నగర్ కమ్యూనిటీ స్థలంపై ఆరోపణలకు స్పందన"
- "కోర్టు తీర్పుకే నేను ( కే తిరుపతయ్య) తలవంచుతాను"

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 17):లెనిన్ నగర్ వాస్తవ్యులు కొందరు వ్యక్తులు కామోజీ తిరుపతయ్యపై తప్పుడు ఆరోపణాలు చేయడంలో ఆయన స్పష్టిమైన వివరణ ఇచ్చారు.మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ లేనిన్ నగర్ నాయి బ్రాహ్మణ్ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కోఆర్డినేటర్ కామోజీ తిరుపతయ్య తనపై వచ్చిన స్థల కబ్జా ఆరోపణలను ఖండిస్తూ, శుక్రవారం లెనిన్ నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు కమ్యూనిటీ సంఘ స్థలం కబ్జా చేశారంటూ స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు.

సాదుల అశోక్ స్థలాన్ని చట్టబద్ధంగా అశోకు చెప్పిన రోక్కానికే కొనుగోలు చేశానన్నారు.

సాదుల అశోక్ అనే వ్యక్తి ప్లాట్ నెంబర్ 451లో 60 గజాల స్థలం కలిగి ఉన్నారు. అందులో 40 గజాలు కొనుగోలు చేశానని విలేకరుల ముందు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఇంద్రమ్మ ఇండ్ల కోఆర్డినేటర్‌గా బీసీ సెల్ లో ఉన్న నేను ఎల్లప్పుడూ సామాజిక సేవలో ముందుంటాను, కానీ నాపై కొందరు పడిరాకా కబ్జా ఆరోపణలు చేయడం కొందరు వ్యక్తులకు తగదు, అని తెలిపారు. ఈ స్థలంపై కోర్టు తీర్పుకే నేను తలవంచుతాను,



నేను ఎటువంటి స్థల కబ్జా చేయలేదని ప్రమాణపూర్వకంగా చెపుతున్నానన్నారు. ఈ విషయం కోర్టు పరిధిలో ఉంది. కోర్టు తీర్మానానికి నేను ఎప్పుడైనా తలవంచుతాను, అని అన్నారు. కమ్యూనిటీ సంఘం సభ్యులు లేఔట్‌లో కమ్యూనిటీ హాల్ స్థలానికి గల పరిమితులు తెలుసుకుని తప్పుగా ఆరోపణలు చేయడం సమంజసం కాదని వ్యాఖ్యానించారు.

అదేవిధంగా ఆయన గతంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే అనుచరుడిగా పనిచేశాను అన్నారు. నా నిజాయితీ, నా వ్యక్తిత్వం అమ్మవారితో పాటు ప్రజలకు తెలిసిందే. లేనిన్ నగర్ కమిటీ స్థలంపై వాసవికులవీ నేను ఎటువంటి సంతకాల దుర్వినియోగం చేయలేదు అని పేర్కొన్నారు. నిజ నిజానిజాలు పరిశీలించి కొందరు వ్యక్తులు ఆరోపణలను పర్యవేక్ష చేస్తారని కోరారు. నేను కొనుగోలు చేసిన స్థలం డాక్యుమెంట్లు స్థానికంగా మున్సిపల్, మండల అధికారులకు తెలపడం జరిగిందన్నారు. నిజాన్ని నిర్భయంగా ఎప్పుడైనా ఎక్కడైనా ధైర్యంగా చెప్తాను, అని కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్ల కోఆర్డినేటర్ కామోజీ తిరుపతయ్య తెలిపారు.

## ఆర్టీసీ బస్సు–బొలెరో ఢీ





కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 17): కేశంపేట మండలం తొమ్మిదిరేకులలో శుక్రవారం ఉదయం ఆర్టీసీ బస్సు టిఎస్07జడ్4011 –బొలెరో వాహనం టిఎస్07యూఎఫ్0220 ఢీకొన్న సంఘటన చోటు చేసుకుంది. అఫ్జల్‌గంజ్ నుంచి మిడ్జిల్ మండలం రాణిపేటకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును మండలంలోని దత్తాయపల్లి నుంచి చిన్న ఆదిరాలకు కూలీలతో వెళ్తున్న బొలెరో వాహన డ్రైవర్ పెద్దిని ప్రవీణ్ అజాగ్రత్తగా నడపడంతో రెండు వాహనాలు ఢీ కొన్నాయి. ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణీకులకు, బొలెరో ఉన్న కూలీలకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ సంఘటనపై ఆర్టీసీ డ్రైవర్ వర్కాల కృష్ణయ్యగౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ నరహరి తెలిపారు.

## ప్రజలంతా స్వచ్ఛందంగా బందు పాటించాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా హైకోర్టు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక స్టే విధించడం రాజ్యాంగ విరుద్ధమని బీసీ జేఏసీ చైర్మన్,ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర బందు నేడు ఉదయం 4:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని వెల్లడించారు. శుక్రవారం బీసీ జేఏసీ కో చైర్మన్ నారగోని అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణతో కలిసి మాట్లాడారు. ఈ బందులో మెడికల్ షాపులు, హాస్పిటల్స్ మాత్రమే మినహాయింపు ఉందని తెలిపారు. హైకోర్టు 30 బీసీ సంఘాలు వేసిన ఇంప్లీడ్ పిటీషనర్ల వాదనలు వినకుండానే స్టే విధించడం దురదృష్టకరమన్నారు. జనాభా లెక్కలు ఉంటే రిజర్వేషన్లకు 50 శాతం సీలింగు వర్తించదనే సుప్రీంకోర్టు తీర్పును గుర్తు చేశారు. ఎలాంటి అవరోధాలు లేని జీవోకు స్టే ఎందుకని ఆయన ప్రశ్నించారు. న్యాయం కోసమే బీసీలు బందుకు పిలుపునిచ్చారని అన్నారు. అన్ని పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, సంచార జాతులు మద్దతు ఇచ్చిన ఈ బందులో అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. రాజ్యాంగబద్ధమైన హక్కులు బీసీలకు ఇచ్చేవరకు యుద్ధం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. న్యాయం కోసం జరుగుతున్న ఈ బందులో బీసీ నేతలను ముందస్తు అరెస్టులు చేయొద్దని డీజీపీకి విజ్ఞప్తి చేశారు. అటువంటి ఘటనలు జరుగుతే ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వెల్లడించారు. బందు అనంతరం విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో బీసీ నేతలు అల్లంపల్లి రామకోటి, ఉదయనేత, కొండ దేవయ్య, హరి సింగ్ , శారద, మోడీ రాందేవ్, రవి యాదవ్, బాలయ్య , వీరన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## బంద్‌ను విజయవంతం చేయాలి

కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 17): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం నిర్వహించే రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని వివిధ పార్టీలకు చెందిన బీసీ నాయకులు రాయికంటి రామస్వామి, కావలి యాదయ్య, రాజేష్ పటేల్, దర్గా రాంచంద్రయ్య, బి మల్లేష్ గౌడ్, బోయ శంకర్, కె రాములు గౌడ్, గోవర్ధన్ గౌడ్, మంత్రి మల్లేష్, ఈసరి సత్యానారాయణ, రెడ్డి నర్సింలు, సున్నాల శ్రీనివాస్, ఎం నరేందర్, కుమ్మరి బాల్‌రాజ్, లింగమయ్య గౌడ్, మల్లయ్య, ఈ శంకర్, రవి గౌడ్, శేఖర్, సి పెంటయ్య, దర్గా వెంకటేష్, జి వెంకటేష్ గౌడ్, కె యాదయ్య, కావలి లక్ష్మయ్య, చేవెళ్ల కృష్ణయ్య, ఈరాపురం రఘునాథ్ గౌడ్, ఎం మధు, బోయ శ్రీశైలం, బి నర్సింలు, పుల్గమోని వెంకటేష్, సేరిగూడెం శివశంకర్, రమేష్‌లు కోరారు. బంద్‌కు వ్యాపారులు, దుకాణాల యజమానులు సహకరించాలని వారు కోరారు.